

ANGRAU

ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయము

# వ్యవసాయం

వ్యవసాయ సచిత్ర మాస పత్రిక

సంపుటి - 15 సంచిక - 06 జూన్ 2023 పేజీలు - 44 వెల రూ. 20/-



# ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయములో జరిగిన

# వివిధ కార్యక్రమాల దృశ్యమాలిక



కె.వి.కె. కార్యాచరణ ప్రణాళిక సమావేశం @ కృష్ణ ఆడిటోరియం, లాం.






వ్యవసాయ పరిశోధనా మరియు విస్తరణ సలహామండలి సమావేశాలు

@ ఆర్.ఎ.ఆర్.ఎస్., లాం. @ ఆర్.ఎ.ఆర్.ఎస్., అనకాపల్లి.




జీవ నియంత్రణ పద్ధతులపై అవగాహన కార్యక్రమం @ ఆర్.ఎ.ఆర్.ఎస్., అనకాపల్లి.




ప్రత్తిలో ప్రదర్శనాక్షేత్రాల నిర్వాహణ సమావేశం (2023-24) @ ఆర్.ఎ.ఆర్.ఎస్., లాం.

ANGRAU

# వ్యవసాయం

శ్రీ శోభకృత్ నామ సం॥
జ్యేష్ఠ మాస శు.ద్వాదశి మొ॥
ఆషాఢ మాస ద్వాదశి వరకు

## సంపాదక వర్గం

ప్రధాన సంపాదకులు
**డా॥ ఎ. లలిత**
ప్రధాన వ్యవసాయ సమాచార అధికారి (ఎఫ్.ఎ.సి.)

సంపాదకులు
**డా॥ యం. వెంకటరాములు**
సీనియర్ శాస్త్రవేత్త (విస్తరణ)

వ్యవసాయం మాస పత్రిక
సంవత్సర చందా రూ. 200/- లేదా
జీవితకాల (10 సంవత్సరములు) చందా
రూ. 1000/- నగదు రూపంలో లేదా డి.డి.
రూపంలో చెల్లించవచ్చు.
మని ఆర్డర్ లేదా డి.డి అయితే PRINCIPAL AGRICULTURAL INFORMATION OFFICER, GUNTUR, ANDHRA PRADESH పేరిట తీసి
గుంటూరులో చెల్లే విధంగా పంపించాలి.

చిరునామా :
ప్రధాన వ్యవసాయ సమాచార అధికారి
వ్యవసాయ సమాచార మరియు ప్రసార కేంద్రం
ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయము
అడ్వాన్స్‌డ్ పోస్టు గ్రాడ్యుయేషన్ సెంటర్ ఆవరణ,
లాం, గుంటూరు - 522 034, ఆంధ్రప్రదేశ్.
ఫోన్ : 91005 00223
ఈ-మెయిల్ : paio@angrau.ac.in

## విషయ సూచిక

1. ఉపకులపతి సందేశం .................................. 5
2. విస్తరణ సంచాలకుల సందేశం ......................... 6
3. వివిధ పంటలలో ఈ మాసంలో చేయవలసిన వ్యవసాయ పనులు ...................................... 7
4. సాంకేతిక వ్యాసాలు
- విశ్వవిద్యాలయంలో లభించు విత్తనాలు ............. 18
- రాబోయే పంట కాలానికి విత్తన ఎంపికలో మెళకువలు ........................................... 28
- రైతు స్థాయిలో మొలక శాతం పరీక్షించే పద్ధతులు .. 29
- ఖరీఫ్‌లో చిరుధాన్య పంటల సాగుకు సూచనలు .... 30
- మునగ సాగు లాభాలు బహు బాగు ................. 33
- కొబ్బరిలో ఆకుమచ్చ / ఆకు ఎండు తెగులు - సమగ్ర యాజమాన్యం ................................ 35
- పెరటి కోళ్ళలో సంభవించే వ్యాధులు - నివారణ చర్యలు ................................................ 38
5. విశ్వవిద్యాలయ వార్తలు............................... 40
6. రైతుల సమస్యలు - శాస్త్రవేత్తల సలహాలు........... 41
7. కర్షక విజయాలు
- శనగకు ముందు కొత్తిమీర సాగుతో అధిక ఆదాయం ... 42

పాఠక మహాశయులు మాసపత్రిక అభ్యున్నతికి తోడ్పడుటకుగాను
తమ అమూల్యమైన సలహాలను, సూచనలను అందచేయవలసిందిగా కోరుచున్నాము.

# జూన్ మాసం క్యాలెండర్ - 2023

| SUN<br>ఆది | MON<br>సోమ | TUE<br>మంగళ | WED<br>బుధ | THU<br>గురు | FRI<br>శుక్ర | SAT<br>శని |
|---|---|---|---|---|---|---|
| | | | | **1**<br>శు.ద్వాదశి ఉ. 11-09<br>స్వాతి తె. 5-20<br>ఉ.వ. 10-25 ల 12-04 | **2**<br>త్రయోదశి ఉ. 10-58<br>విశాఖ తె. 5-35<br>ఉ.వ. 10-59 ల 12-36 | **3**<br>చతుర్దశి ఉ. 10-16<br>అనూరాధ తె. 5-10<br>ఉ.వ. 9-30 ల 11-05 |
| **4**<br>పూర్ణిమ ఉ. 9-09<br>జ్యేష్ఠ తె. 4-27<br>ఉ.వ. 10-36 ల 12-09 | **5**<br>బ.పాడ్యమి ఉ. 7-37, విదియ తె. 5-45, మూల తె. 3-24<br>ప.వ. 12-06 ల 1-37,<br>రా.వ. 1-52 ల 3-24 | **6**<br>తదియ తె. 3-33<br>పూర్వాషాఢ రా. 2-06<br>ప.వ. 12-28 ల 1-59 | **7**<br>చవితి రా. 1-15<br>ఉత్తరాషాఢ రా. 12-35<br>ఉ.వే. 9-35 ల 11-05,<br>తె.వ. 4-18 ల | **8**<br>పంచమి రా. 10-49<br>శ్రవణం రా. 10-58<br>ఉ.శే.వ. 5-48,<br>రా.వ. 2-41 ల 4-10 | **9**<br>షష్ఠి రా. 8-21<br>ధనిష్ఠ రా. 9-19<br>తె.వ 4-01 ల 5-31 | **10**<br>సప్తమి సా. 5-56<br>శతభిషం రా. 7-42<br>రా.వ. 1-42 ల 3-12 |
| **11**<br>అష్టమి ప. 3-39<br>పూర్వాభాద్ర సా. 6-14<br>తె.వ 3-19 ల 4-50 | **12**<br>నవమి ప. 1-33<br>ఉత్తరాభాద్ర సా. 4-58<br>తె.వ 4-29 ల 6-01 | **13**<br>దశమి ఉ. 11-44<br>రేవతి సా. 4-00<br>వర్జ్యము లేదు | **14**<br>ఏకాదశి ఉ. 10-15<br>అశ్విని ప. 3-23<br>ఉ.వ. 11-29 ల 1-02,<br>రా.వ. 12-54 ల 2-29 | **15**<br>ద్వాదశి ఉ. 9-11<br>భరణి ప. 3-11<br>తె.వ. 3-18 ల 4-55 | **16**<br>త్రయోదశి ఉ. 8-33<br>కృత్తిక ప. 3-26<br>వర్జ్యము లేదు | **17**<br>చతుర్దశి ఉ. 8-28<br>రోహిణి సా. 4-12<br>ఉ.వ. 7-56 ల 9-35,<br>రా.వ. 10-05 ల 11-46 |
| **18**<br>అమావాస్య ఉ. 8-52<br>మృగశిర సా. 5-28<br>రా.వ. 2-28 ల 4-11 | **19**<br>శు.పాడ్యమి ఉ. 9-47<br>ఆర్ద్ర రా. 7-12<br>వర్జ్యము లేదు | **20**<br>విదియ ఉ. 11-08<br>పునర్వసు రా. 9-20<br>ఉ.వ. 8-16 ల 10-00 | **21**<br>తదియ ప. 12-52<br>పుష్యమి రా. 11-45<br>ఉ.వ. 6-08 ల 7-54 | **22**<br>చవితి ప. 2-47<br>ఆశ్రేష రా. 2-20<br>ప.వ. 1-55 ల 3-42 | **23**<br>పంచమి సా. 4-47<br>మఘ తె. 4-54<br>ప.వ. 3-37 ల 5-23 | **24**<br>షష్ఠి సా. 6-41<br>పుబ్బ పూర్తి<br>ప.వ. 1-44 ల 3-30 |
| **25**<br>సప్తమి రా. 8-20<br>పుబ్బ ఉ. 7-25<br>ప.వ. 3-14 ల 4-58 | **26**<br>అష్టమి రా. 9-35<br>ఉత్తర ఉ. 9-29<br>సా.వ. 6-28 ల 8-11 | **27**<br>నవమి రా. 10-24<br>హస్త ఉ. 11-11<br>రా.వ. 7-35 ల 9-16 | **28**<br>దశమి రా. 10-44<br>చిత్ర ప. 12-24<br>సా.వ. 6-10 ల 7-49 | **29**<br>ఏకాదశి రా. 10-34<br>స్వాతి ప. 1-10<br>సా.వ. 6-49 ల 8-26 | **30**<br>ద్వాదశి రా. 9-54<br>విశాఖ ప. 1-25<br>సా.వ. 5-22 ల 6-57 | |

## రోహిణి-మృగశిర కార్తెలు (25.05.23 నుండి 21.06.23)

| | | |
|---|---|---|
| వరి | : | సార్వా వరి నారు పోయుట, మెట్ట వరి సాగు విత్తుట, వరి వేయబోయే పొలాల్లో పశువుల ఎరువులు వేయుట, ప్రధాన పొలం తయారీ పనులు |
| జొన్న | : | వేసవి జొన్న పంటకోత |
| మొక్కజొన్న | : | దమ్ములు చేయుట, ఎరువులు వేసి దుక్కులు దున్నుట, ఖరీఫ్ పంటలను విత్తుట |
| కాయధాన్యాలు | : | తక్కువ పంట కాలపు పెసర, మినుము, కంది విత్తుట. అంతర కృషి చేయుట. |
| గోగు | : | రసాయనిక ఎరువులు వేయుట |
| సజ్జ | : | ఎరువులు వేసి దుక్కులు దున్నుట, విత్తనం వేయుట |
| ఆముదం | : | ఎరువులు వేసి దుక్కులు దున్నుట |
| ప్రత్తి | : | ఎరువులు వేసి దుక్కులు దున్నుట, విత్తనం వేయుట |
| వేరుశనగ | : | రసాయనిక ఎరువులు వేసి విత్తుట |
| చెఱకు | : | నీటి యాజమాన్యం, అంతరకృషి |
| రాగి | : | నారు మడి |

## ఆరుద్ర కార్తె (22.06.23 నుండి 05.07.23)

| | | |
|---|---|---|
| వరి | : | నారు మళ్ళలో అంతరకృషి, సస్యరక్షణ, మెట్ట వరి సాగులో అంతర కృషి, ఎరువులు వేయుట |
| జొన్న | : | దుక్కులు దున్నుట, రసాయనిక ఎరువులు వేయుట, విత్తనం వేయుట |
| మొక్కజొన్న | : | సస్యరక్షణ - విత్తనం వేయుట |
| ప్రత్తి | : | అంతరకృషి, మొక్కలను పలుచన చేయుట |
| గోగు | : | అంతర కృషి, మొక్కలను పలుచన చేయుట |
| పప్పుధాన్యాలు | : | వర్షాలు ఆలస్యం అయినచో కంది విత్తుటకు భూమిని తయారుచేయుట - విత్తుట |
| చెఱకు | : | కాలువలు త్రవ్వి మట్టిని ఎగద్రోయుట |
| రాగి | : | విత్తడం |

# సమీకృత వ్యవసాయంతో అధిక ఆదాయం



డా॥ ఏ. విష్ణువర్ధన రెడ్డి
ఉపకులపతి
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయము

భారతదేశంలో సుమారు 56 శాతం ప్రజలు వ్యవసాయం మరియు అనుబంధ రంగాలపై ఆధారపడి జీవిస్తున్నారు, అంతేకాకుండా వ్యవసాయరంగం దేశ ఆర్థికాభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నది. కాని ఈ మధ్యకాలంలో వాతావరణంలో సంభవిస్తున్న మార్పులు మరియు ఇతర కారణాల వలన ఈ రంగం కొన్ని ఒడిదొడుకులను ఎదుర్కొవడంతో రైతాంగం ఆశించినంత ఆదాయాన్ని ఆర్జించలేకపోతున్నారు. దీనికి ఓ పరిష్కార మార్గంగా రైతుల "సమీకృత వ్యవసాయం" ను పాటించడం ద్వారా వారి ఆదాయాన్ని పెంచుకోవచ్చు.

సమీకృత వ్యవసాయ విధానంలో వివిధ వ్యవసాయానుబంధ రంగాలను మేళవించి, ఒక రంగంగా సాధించవచ్చును. ఈ పద్ధతిలో వ్యవసాయానుబంధ రంగాలైన పశువుల పెంపకం, కోళ్ళ పెంపకం, గొర్రెల పెంపకం, చేపల పెంపకం, ఉద్యాన పంటల పెంపకం మొదలగునవి చాలా ముఖ్యమైనవి. వీటి సాగు ద్వారా వచ్చే వ్యర్థాలను అవసరార్థం ఉపయోగిస్తూ, ఎక్కడా వ్యర్థాలు ఉండకుండా, తగిన రీతిలో ఉపయోగించటం ద్వారా వ్యర్థాల సమర్థ వినియోగం జరగటమే కాకుండా అధిక పోషక విలువలు కలిగిన ఆహారోత్పత్తులను, సేంద్రీయ ఎరువులను మరియు వంట చెరకును ఉత్పత్తి చేయవచ్చును. ఈ విధంగా వివిధ వ్యవసాయానుబంధ రంగాలను సరైన రీతిలో మేళవించడం ద్వారా అధిక ఆదాయాన్ని ఆర్జించే అవకాశం గలదు.

పశుపోషణ, కోళ్ళ పెంపకం, గొర్రెల పెంపకం మొదలగునవి చేపట్టడం ద్వారా అధిక పోషక విలువలు కలిగిన ఆహారం, గ్రుడ్లు, మాంసం ఉత్పత్తి చేయడం ద్వారా అధిక ఆదాయ వనరులుగా వీటిని మార్చవచ్చును. చేపల పెంపకం ద్వారా మిగిలిన రంగాల వ్యర్థాలను సమర్థవంతంగా వినియోగిస్తూ, మంచి పోషక విలువలు గల చేప మాంసాన్ని ఉత్పత్తి చేసి అదనపు ఆదాయాన్ని ఆర్జించవచ్చును. ఉద్యాన పంటలైన పండ్ల మొక్కలను కొంత భూమిలో నాటడం ద్వారా ప్రతి ఏడాదిలో స్థిర ఆదాయం పొందే అవకాశం ఉంది. అలాగే కొంతమేర కూరగాయలను, పూలను సాగు చేస్తే రోజువారికి కావాల్సిన ఖర్చులను వీటితో వచ్చే ఆదాయంతో భరించవచ్చును. సమగ్ర వ్యవసాయ విధానంలో ఎంచుకొనే వ్యవసాయానుబంధ రంగాలను అక్కడి స్థానిక పరిస్థితులనుకనుగుణంగా ఎంచుకోవడం ద్వారా అధిక ఆదాయాన్ని ఆర్జించవచ్చును.

రైతు శ్రేయస్సు కోసం అహర్నిశలు పరితపించే మన రాష్ట్ర ప్రభుత్వం సమీకృత వ్యవసాయం వైపు రైతాంగాన్ని మళ్ళించడానికి కృషి చేస్తున్నది. ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కూడా సమగ్ర వ్యవసాయ పద్ధతులపై పరిశోధనలు చేపడుతూ రైతుల ఆదాయం పెంచడానికి కృషి చేస్తున్నది. మా విస్తరణ వ్యవస్థలైన ఏరువాక, కృషి విజ్ఞాన కేంద్రాల ద్వారా వ్యవసాయ అనుబంధ రంగాల సమగ్ర విషయ పరిజ్ఞానాన్ని రైతుల వద్దకు తీసుకువెళ్ళడం జరుగుతుంది. కావున రైతాంగం సమీకృత వ్యవసాయ విధానాల ద్వారా తమ వ్యవసాయాన్ని ఆధునీకరించుకొని అధిక ఆదాయాన్ని ఆర్జించాలని ఆశిస్తున్నాను.

(ఏ. విష్ణువర్ధన రెడ్డి)

# సమీకృత వ్యవసాయంతోనే రైతు ఆర్థిక అభివృద్ధి సాధ్యం



డా॥ ఏ. సుబ్బరామి రెడ్డి
విస్తరణ సంచాలకులు
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయము

వ్యవసాయ ప్రధానమైన మన దేశంలో రైతుల ఆర్థిక అభివృద్ధికి వ్యవసాయాన్ని లాభసాటిగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది. దీనికి గాను, రైతులు ప్రణాళికాబద్ధంగా తగు సాంకేతిక సమాచారాన్ని ఉపయోగించుకొని, వాతావరణ మార్పులకు అనుగుణంగా సమీకృత వ్యవసాయ పద్ధతులను పాటించినప్పుడు మాత్రమే అధిక లాభాలు పొందడానికి అవకాశం ఉంటుంది.

రైతులు సమీకృత వ్యవసాయంలో భాగంగా వ్యవసాయంతో పాటుగా వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి, జీవాల సాగు, కోళ్ళ పెంపకం మొదలైనవి చేపట్టి ఆర్థికంగా కొంతమేర లాభాలను ఆర్జించవచ్చు. ఒకేసారి పంటల సాగు మరియు పశువులను పెంచడం వలన రైతులకు చాలా లాభాలు ఉన్నాయి. ఈ పద్ధతి వలన భూసారం వృద్ధి చెందడమే కాకుండా నేల యొక్క ఉత్పాదక శక్తి కూడా పెరుగుతుంది. కాలానుగుణంగా పశువుల పెంపకంలో కూడా చాలా మార్పులు వచ్చాయి. పశువుల ఎంపిక, వాటి పోషణ, ఆరోగ్యం, పునరుత్పత్తి విషయంలో వచ్చిన మార్పులను గమనించి తగు జాగ్రత్తలు వహించాలి. పశువుల విసర్జకాలను సేకరించి, నాణ్యమైన సేంద్రీయ ఎరువుగా మార్చి వాడటం వలన రసాయన ఎరువుల వినియోగం కొంత తగ్గడంతో పాటు పంట నాణ్యతను కూడా పెంచుకోవచ్చు.

రైతులకు, ముఖ్యంగా యువతరానికి సాంకేతిక విజ్ఞానాన్ని అందించి వారిలో సమీకృత వ్యవసాయం పట్ల అవగాహన పెంచుతూ వ్యవసాయ అభివృద్ధికై ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారు. ప్రతి జిల్లాలో రైతులకు అందుబాటులో ఉండే ఏరువాక కేంద్రాలు మరియు కృషి విజ్ఞాన కేంద్రాలు ఈ దిశలో రైతులకు శిక్షణలు, ప్రదర్శనలు, క్షేత్ర సందర్శనలు, చర్చా వేదికలు వంటి కార్యక్రమాలు చేపట్టి రైతుల సాధికారతను పెంచడం జరుగుతుంది. అంతేకాక ఈ పద్ధతిని అవలంభిస్తున్న రైతులను గుర్తించి, వారు అనుసరించే సాగు విధానం, దానిలో ఉన్న సాధక బాధలను తెలుసుకొని, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించడానికి వివిధ అనుబంధ శాఖల సమన్వయంతో రైతులకు సూచనలు ఇవ్వడమే కాక, ఆయా శాఖల ద్వారా ఆర్థిక చేయూతను మరియు నైపుణ్యత అందేందుకు కృషి చేస్తున్నాయి.

సమీకృత వ్యవసాయ విధానం ద్వారా రైతులకు స్థిరమైన ఆదాయం లభించడంతో పాటు పోషకాహార భద్రత కూడా లభిస్తుంది. కావున ఎక్కువ మందికి ఉపాధిని కల్పించే ఈ సమగ్ర వ్యవసాయ విధానాన్ని రైతు సోదరులు పాటించి అధిక దిగుబడులు సాధించడంతో పాటు ఆర్థికాభివృద్ధి సాధించగలరని కోరుకుంటున్నాను.



(ఏ. సుబ్బరామి రెడ్డి)




ఆంధ్రప్రదేశ్ లో రానున్న సార్వాలో సుమారు 15 నుండి 16 లక్షల హెక్టార్లలో వరి సాగుకు అవకాశం వున్నది. సాధారణంగా సార్వాలో జూన్ 15 నుంచి జూన్ 30 వరకు నారుమడులు వేసుకోవాలి. సార్వాలో సాగు చేసే రకాలు కాండం ధృఢంగా వుండి, చేనుపై పడిపోకుండా, దోమను ఎండాకు తెగుళ్ళను తట్టుకోగలిగినవై వుండాలి. అంతేగాక మంచి గింజ నాణ్యత కలిగి అధిక దిగుబడులనిచ్చే రకాలు అయి వుండాలి. పచ్చి బియ్యానికి అనువుగా వుండి నాణ్యత గల బియ్యం ఆవశ్యకత వున్న నేపధ్యంలో, అలాంటి రకాల సాగు రైతుకు ఎంతైనా ఉపయుక్తంగా వుంటుంది. సాధారణ పరిస్థితులలో వివిధ వాతావరణ మండలాలకు అనువైన వంగడములు మరియు వాటి లక్షణములు క్రింద వివరించబడ్డాయి. ముంపు ఎక్కువగా వచ్చే ప్రాంతాలు మరియు చౌడు ఎక్కువగా వున్న ప్రాంతాలలో ఆయా పరిస్థితులను తట్టుకునే రకాలను వేసుకోవాలి.

**కృష్ణా మండలం :** యం.టి.యు. రైస్ 1318, మారుటేరు మషూరి (యం.టి.యు. 1262), ఇంద్ర, స్వర్ణ, అమర, అక్షయ, కృష్ణవేణి, బాపట్ల సన్నాలు, సాంబ మషూరి, బావపురి సన్నాలు, వరం, బాపట్ల మషూరి, క్షీర, మారుటేరు సాంబ (యం.టి.యు. 1224), యం.టి.యు. 1212, యం.టి.యు. 1280, యం.టి.యు. 1281, తేజ, నెల్లూరు సిరి, ప్రకాశం జిల్లాలకు ఎన్.ఎల్.ఆర్. 9674, పార్థివ, స్వర్ణముఖి, అక్షయ, బావపురి సన్నాలు, నెల్లూరు సోన, బాపట్ల మషూరి.

**గోదావరి మండలం :** యం.టి.యు. రైస్ 1318, స్వర్ణ, ఇంద్ర, పుష్యమి, అమర, భీమ, అక్షయ, సాంబ మషూరి, మారుటేరు మషూరి (యం.టి.యు. 1262), యం.టి.యు. 1212, యం.టి.యు. 1280, యం.టి.యు. 1281, క్షీర, తేజ, నెల్లూరు సిరి, శ్రావణి, నంద్యాల సోన రకాలను సాగు చేసుకొనవచ్చు.

**ఉత్తరకోస్తా మండలం :** యం.టి.యు. రైస్ 1318, శ్రీకాకుళం సన్నాలు, స్వర్ణ, ఇంద్ర, అమర, మారుటేరు మషూరి (యం.టి.యు. 1262), వసుంధర, సోనా మషూరి, శ్రీకూర్మ, వంశధార, పుష్యమి, వరం, మారుటేరు సాంబ (యం.టి.యు. 1224), సుజాత, శ్రావణి, యం.టి.యు. 1310, యం.టి.యు. 1321, సస్య, భవతి, తేజ, నెల్లూరు సిరి, నంద్యాల సోన రకాలను సాగు చేసుకొనవచ్చు.

**దక్షిణ మండలం :** పార్థివ, నెల్లూరు సోన, ఎన్.ఎల్.ఆర్. 9674, ఎన్.ఎల్.ఆర్. 4001 (నెల్లూరు సిరి) మారుటేరు సాంబ (యం.టి.యు. 1224), బాపట్ల మషూరి, యం.టి.యు. 1310, యం.టి.యు. 1321, సస్య, భవతి, తేజ, నంద్యాల సోన రకాలను సాగు చేసుకొనవచ్చు.

**అత్యల్ప వర్షప్రాంత మండలం :** సాంబ మషూరి, నంధ్యాల సన్నాలు, నెల్లూరు సోన, నెల్లూరు మషూరి, నంద్యాల సోన (ఎన్.డి.ఎల్.ఆర్. 7), మారుటేరు సాంబ (యం.టి.యు. 1224), యం.టి.యు. 1310, యం.టి.యు. 1321 రకాలను సాగు చేసుకొనవచ్చు.

**ఉన్నత శ్రేణి గిరిజన మండలం :** నెల్లూరు మషూరి, కాటన్ దొర సన్నాలు, తరంగిణి, మారుటేరు సాంబ (యం.టి.యు. 1224) రకాలను సాగు చేసుకొనవచ్చు.

- ముంపు ప్రాంతాలలో యం.టి.యు. రైస్ 1232, బాడవ మషూరి, అమర, ఇంద్ర, భీమ, క్షీర మరియు చౌడు ప్రాంతాలలో యం.టి.యు. రైస్ 1293, యం.సి.యం. 103, ఇంద్ర, నెల్లూరు సోన, పాండురంగ వంటి రకాలు సాగు చేసుకోవాలి.

**విత్తన శుద్ధి :** విత్తనం ద్వారా వచ్చే తెగుళ్ళను నివారించడానికి ఒక కిలో విత్తనానికి 1.0 గ్రా. కార్బండెజిమ్ పట్టించి లీటరు నీటిలో 24 గంటల నానబెట్టి 24 గంటలు మండె కట్టిన తర్వాత నారుమడిలో వేసుకోవాలి.

**విత్తన మోతాదు :** నాటు పద్ధతికి ఎకరానికి 20-25 కిలోలు, వెదజల్లుటకు మెట్ట భూములలో 24-30 కిలోలు, గొర్రుతో వర్షాధారంగా విత్తడానికి 25-30 కిలోలు, శ్రీ సాగుకు 2 కిలోలు, యాంత్రిక సాగుకు 12-15 కిలోలు.

**ఆరోగ్యవంతమైన నారు పెంచడానికి సూచనలు :** అధిక దిగుబడినిచ్చు రకాన్ని ఎంపిక చేసుకొని నాణ్యమైన విత్తనాన్ని

ప్రభుత్వ లేదా ప్రైవేటు రంగ సంస్థలు లేదా రైతు వారీగా సేకరించుకోవాలి. విత్తనం సంచి లేబుల్ మీద కనీసం 80% మొలక శాతం వుందో లేదో గమనించుకోవాలి.

- నారుమడిని 10–12 రోజుల వ్యవధిలో 3 దఫాలుగా దమ్ము చేసి చదును చేసి నీరు బయటకు పోవుటకు వీలుగా కాలువలు చేసుకోవాలి.
- ఐదు సెంట్ల నారుమడికి దమ్ములో 6 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, నారుమడి చల్లిన వారం నుండి పది రోజులకు 2 కిలోల యూరియా మరియు మ్యూరేట్ ఆఫ్ పొటాష్‌ను వేసుకోవాలి.
- నారుమడిలో కలుపు నివారణకు విత్తిన 7–8 రోజుల లోపు (ప్రిటిలాక్లోర్ 50% ద్రావకం లీటరు నీటికి 2 మి.లీ. లేదా పైరాజోసల్ఫ్యూరాన్ ఇథైల్ లీటరు నీటికి 0.4 గ్రా. చొప్పున పిచికారి చేసుకోవాలి. నారు ఎదిగే దశలో ఇంకా కలుపు ఉన్నట్లయితే 15వ రోజున సైహలోఫాప్ బ్యుటైల్ 10% ద్రావకం 2 మి.లీ. ఒక లీటరు నీటికి లేదా బిస్పైరిబాక్ సోడియం 10% ద్రావకం లీటరు నీటికి 0.4 మి.లీ. చొప్పున ఎకరా నారుమడికి 200 లీటర్ల మందు ద్రావణాన్ని పిచికారి చేసుకోవాలి.

**ఆలస్యంగా నారు పోసే రైతులకు సూచనలు :**

- జూన్ నెలలో నారుమడి పోయకుండా ఉన్న ప్రాంతాలలో (నాగార్జున సాగర్ ఆయకట్టు మరియు ఉత్తర కోస్తా జిల్లాలు) వేసవి దుక్కులు చేసుకోవాలి.
- ఖాళీగా వున్న భూములలో పచ్చిరొట్ట ఎరువులైన జీలుగను చల్లుకోవడం వలన భూసారం పెరుగుతుంది.
- సార్వాలో వరి సాగుకి ముందుగా స్వల్పకాలిక అపరాల సాగు నాగార్జున సాగర్ ఆయకట్టు ప్రాంతాలలో లాభదాయకం.

**ఎడగారులో వరి సాగుకు మెళకువలు :**

నెల్లూరు, కడప మరియు చిత్తూరు జిల్లాలలో ఎడగారులో వరి సాగు చేయు రైతులు ఈ క్రింది మెళకువలు పాటించాలి.

- కాలిబాటలు ప్రతి 2 మీటర్లకు 20 సెం.మీ. విధిగా వుండేటట్లు చూసుకోవాలి.
- ప్రధాన పొలమును 3–4 సార్లు దమ్ము చేసి బాగా చదును చేసి నాటుకోవాలి. మిషన్‌తో నాట్లు వేసేటప్పుడు 16–18 రోజుల వయసున్న నారును నాటుకోవాలి.
- ఎకరానికి సిఫారసు చేసిన ఎరువులు 32:24:16 నత్రజని, భాస్వరం, పొటాష్‌ను ఇచ్చు ఎరువులతో పాటు 10 టన్నుల పశువుల ఎరువు వేసుకోవడం వలన వరిలో అధిక దిగుబడులు సాధించవచ్చు.
- మొదటి దఫా సిఫారసు చేసిన భాస్వరం ఎరువును విధిగా నాట్లుకు ముందుగా వేసుకోవడం వలన త్వరగా మూన తిరిగి ఎక్కువ దుబ్బు చేస్తుంది.
- సిఫారసు చేసిన నత్రజని మూడు సమ భాగాలుగా మొదటిసారి నాటడానికి ముందు, రెండవసారి పిలక దశలో, మూడవసారి అంకురం ఏర్పడే దశలో వేసుకోవాలి. పొటాష్ ఎరువును సగం మొదటి దఫాలో మరియు మిగతా సగం అంకురం ఏర్పడే దశలో వేసుకోవాలి.
- ప్రధాన పొలంలో కలుపు నివారణకు నాట్లు వేసిన 3–5 రోజుల లోపు పల్చగా నీరు పెట్టి 25 కిలోల పొడి ఇసుకలో ఎకరానికి 1.5 లీటర్లు బుటాక్లోర్ లేదా 500 మి.లీ. ప్రిటిలాక్లోర్ లేదా బెన్ సల్ఫ్యూరాన్ మిథైల్ + ప్రిటిలాక్లోర్ గుళికలు 4 కిలోలు చొప్పున సమానంగా పడేలా చల్లాలి. కలుపు మందు వేసినపుడు పలచగా నీరు వుండేటట్లు నీరు నిలబెట్టాలి.
- ఊడ్చిన 15–20 రోజులకు గడ్డిజాతి కలుపు మొక్కలు ఎక్కువ వున్నట్లయితే సైహలోఫఫ్ బ్యుటైల్ 10% ద్రావకం 2 మి.లీ. ఒక లీటరు నీటికి లేదా బిస్పైరిబాక్ సోడియం 10% ద్రావకం లీటరు నీటికి 0.4 మి.లీ. చొప్పున ఎకరానికి 200 లీటర్ల మందు ద్రావణాన్ని పిచికారి చేసుకోవాలి. వెడల్పాటి ఆకులున్న కలుపు మొక్కలున్నట్లయితే నాటిన 20–25 రోజులలోపు ఎకరానికి 400 గ్రా. 2,4 డి. సోడియం సాల్ట్ 80% పొడి మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**డా॥ టి. శ్రీనివాస్,** ప్రధాన శాస్త్రవేత్త (వరి)
ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం,
మారుటేరు – 534 122. చరవాణి : 93968 48380




- నైఋతి ఋతుపవనాలు వచ్చిన తర్వాత 7-10 రోజుల వ్యవధిలో 75 మి.మీ. - 100 మి.మీ.ల వర్షం పడిన తర్వాత పొలంలో విత్తనం వేసుకోవాలి. వీలైనంత వరకు ఒక ప్రాంతములోని రైతులందరూ ఒకేసారి విత్తుకుంటే, ముఖ్యంగా గులాబిరంగు పురుగు సస్యరక్షణ సులభమవుతుంది.
- బి.టి. ప్రత్తికి ఎకరాకు 48-60 కిలోల నత్రజని (3 బస్తాల యూరియా), 24 కిలోల భాస్వరం (3 బస్తాల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్) మరియు 24 కిలోల పొటాష్ (40 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్) పోషకాలను అందించాలి. ఆఖరు దుక్కిలో భాస్వరం ఎరువును వేయనట్లైతే, విత్తిన 25-30 రోజుల లోపు సిఫారసు చేసిన మొత్తం భాస్వరం ఎరువును వేసుకోవాలి.
- ప్రత్తి విత్తిన వెంటనే లేదా విత్తిన 48 గంటల లోపల పెండిమిథాలిన్ 1.5-2.0 లీ./ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి నేలంతా తడిచేటట్లు పిచికారి చేయటం వలన విత్తిన 20 రోజుల వరకు కలుపును సమర్థవంతంగా నివారించవచ్చు.
- ప్రత్తి విత్తిన 20-30 రోజులకు మొదటి దఫా సిఫారసు చేసిన నత్రజని మరియు పొటాష్ (50 కిలోల యూరియా + 15 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్) ఎరువులను నేలలో సరిపడినంత తేమ వున్నప్పుడు పై పాటుగా వేసుకుని అరకలతో అంతర కృషి చేసుకోవాలి.
- విత్తిన 20-30 రోజులప్పుడు గొర్రు మరియు గుంటకలతో అంతరకృషి ద్వారా కలుపు నివారణ చేయాలి.
- అవసరాన్ని బట్టి రసం పీల్చు పురుగుల నివారణకు లీటరు నీటికి ఎసిఫేట్ 1.5 గ్రా. లేదా ఫిప్రోనిల్ 2.0 మి.లీ. లేదా ఇమిడాక్లోప్రిడ్ 200 యస్.ఎల్. 0.4 మి.లీ. లేదా ఎసిటామాప్రిడ్ 0.2 గ్రా. లేదా థయోమిథాక్సామ్ 0.2 గ్రా. కలిపి పిచికారి చేయాలి. విత్తిన 60 రోజుల వరకు నియోనికోటినైడ్ మందులైనటువంటి ఇమిడాక్లోప్రిడ్, ఎసిటామాప్రిడ్ మరియు థయోమిథాక్సామ్ మందులను పిచికారి చేయరాదు.

**డా॥ యం. సుధారాణి,** ప్రధాన శాస్త్రవేత్త (ప్రత్తి)
ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం,
లాం, గుంటూరు - 522 034. చరవాణి : 99896 25207




**మినుము మరియు పెసరలో అనువైన రకాలు :**

**మినుము :** జి.బి.జి. 1, టి.బి.జి. 104, ఎల్.బి.జి. 787, ఎల్.బి.జి. 752, పి.యు. 31, ఎల్.బి.జి. 884.

**పెసర :** ఎల్.జి.జి. 607, ఎల్.జి.జి. 460, ఐ.పి.యం. 2-14, టి.యం. 96-2, డబ్ల్యు.జి.జి. 42.

**నేల తయారీ :** తేమను నిలుపుకొని, మురుగు నీరు పోవు వసతి గల భూములు అనుకూలం. చౌడు భూములు పనికిరావు. మే నెలలో కురిసిన వర్షాలను అదునుగా చేసికొని నేలను గొర్రుతో మెత్తగా తయారు చేసుకోవాలి. ఆఖరి దుక్కిలో 20 కిలోల నత్రజని, 50 కిలోల భాస్వరం ఎరువులను హెక్టారుకు వేసి కలియదున్నాలి.

**విత్తన శుద్ధి :** కిలో విత్తనానికి 3 గ్రా. థైరమ్ లేక కాప్టాన్ లేదా మాంకోజెబ్ మందుతో విత్తనశుద్ధి చేసి తరువాత 5 గ్రా. థయోమిథాక్సామ్ లేదా 5 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ మందుతో విత్తన శుద్ధి చేసి విత్తితే తొలిదశలో ఆశించే రసం పీల్చే పురుగులు మరియు తెగుళ్ళ బారి నుండి కాపాడుకోవచ్చు. ఆఖరిగా

200 గ్రా. రైజోబియం కల్చరును 10 కిలోల విత్తనానికి పట్టించి విత్తుకోవాలి.

**విత్తే సమయం :** జూన్ 1 నుండి జులై 15 వరకు

**విత్తన మోతాదు :** పెసర : 15-16 కి./హెక్టారు

మినుము : 18-20 కి./హెక్టారు

**విత్తే దూరం :** 30×10 సెం.మీ. దూరంలో గొర్రుతో విత్తుకోవాలి.

**అంతరకృషి :** పెసర / మినుము పైరును 30 రోజుల వరకు కలుపు బారి నుండి రక్షించుకోవాలి. 20, 30 రోజుల దశలో గొర్రు / దంతి ద్వారా అంతరకృషి చేస్తే కలుపును నివారించుటయే గాక, తేమను నిలుపుకోవచ్చు. కలుపు అధికంగా వచ్చే భూములలో విత్తిన వెంటనే పెండిమిథాలిన్ 30% ఎకరాకు 1.0-1.4 లీ. చొప్పున లేదా మరుసటి రోజున గానీ పిచికారి చేయాలి.

**కంది :**

**అంతర పంటలు :** కంది + జొన్న / మొక్కజొన్న / సజ్జ 1:2

కంది + పెసర / మినుము / వేరుశనగ / సోయాచిక్కుడు 1:7 నిష్పత్తిలో వేసుకోవాలి.

**రకాలు :** మన ప్రాంతానికి 165-180 రోజులకు పంటకు వచ్చు మధ్యకాలిక రకాలైన, ఎల్.ఆర్.జి. 105, టి.ఆర్.జి. 59, ఎల్.ఆర్.జి. 52, ఆశ, లక్ష్మీ, మారుతి, బి.యస్.యమ్.ఆర్. 736 ముఖ్యమైనవి.

**నేలలు - తయారీ :** వేసవిలో కురిసిన వర్షాలతో భూమిని మెత్తగా దున్నుకోవాలి. ఆఖరి దుక్కిలో హెక్టారుకి 20 కిలోల నత్రజని, 50 కిలోల భాస్వరం నిచ్చే ఎరువులను వేసి కలియ దున్నాలి. విత్తుటకు ముందు 10 కిలోల విత్తనానికి 200 గ్రా. రైజోబియం కల్చరును పట్టించి విత్తుకోవాలి.

**విత్తు సమయం :** జూన్, జులై మాసాలు అనుకూలం.

**విత్తన మోతాదు :** 5-6 కి./ హెక్టారుకు నేల స్వభావం బట్టి 120×20 సెం.మీ. నుండి 240×20 సెం.మీ. వరకు విత్తుకోవచ్చు.

**కలుపు నివారణ :** కలుపు బెడద ఎక్కువగా ఉన్నప్పుడు విత్తిన వెంటనే (24 గంటలకు) ఎకరానికి 1.0-1.4 లీ. పెండిమిథాలిన్ 200 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయవలెను.

**డా॥ ఎస్. రాజమణి,** ప్రధాన శాస్త్రవేత్త (అపరాలు)
ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం. లాం, గుంటూరు.
చరవాణి నెం : 99499 07117

# చెఱకు



- ఉత్తర కోస్తా ప్రాంతంలో వర్షాధారపు చెఱకు సాగుకు నేలను లోతు దుక్కి చేసి, ఎకరాకి 10 టన్నుల చొప్పున బాగా మాగిన పశువుల ఎరువును వేసి కలియదున్నాలి.
- 60 సెం.మీ. ఎడంలో లోతు చాళ్ళు వేసుకోవాలి.
- ట్రాక్టర్‌తో నడిపి "సబ్ సాయిలర్" తో ప్రతి 2 మీ. దూరంలో 1 మీ. లోతున చాలు వేసుకుంటే వర్షపు నీరు భూమిలో నిల్వ ఉండి చెఱకు పంట నీటి ఎద్దడి పరిస్థితులను తట్టు కుంటుంది.
- చెఱకు ముచ్చెలను 10% సున్నపు ద్రావణంలో 60 నిమిషములు ముంచి నాటుకోవడం వలన చెఱకు మొలక శాతం పెరిగి, పంటకు నీటి ఎద్దడిని తట్టుకునే శక్తి వస్తుంది.
- వర్షాధారపు పంటకు ఎకరానికి దుక్కిలో / చాళ్ళలో 125 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ మరియు 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్‌లను వెయ్యాలి.
- చెఱకు ముచ్చెలను చాళ్ళలో బోదెలకు ప్రక్కగా నాటుకోవడం వలన, అధిక వర్షాలకు బోదెలలో వీళ్ళు నిలబడినప్పుడు మొలక నష్టపోకుండా ఉంటుంది.
- చెఱకు ముచ్చెలను నాటిన మూడు రోజుల లోపు ఎకరానికి 2 కిలోల అట్రాజిన్ లేదా 600 గ్రా. మెట్రిబ్యుజిన్ 200 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ముచ్చెలు నాటిన 3 నుండి 30 రోజుల లోపు ఎకరానికి 1.25 టన్నుల చెఱకు చెత్త కప్పడం వలన నేలలోని తేమ సంరక్షించబడి, పీక పురుగు మరియు కలుపు ఉధృతి తగ్గుతుంది.
- తేలిక నేలల్లో చెదలు సమస్య ఎక్కువగా ఉంటుంది. కనుక ముచ్చెలను ఇమిడాక్లోప్రిడ్ 48 ఎఫ్.ఎస్. 1 మి.లీ. లీటరు నీటికి చొప్పున కలిపిన మందు ద్రావణంలో ముంచి శుద్ధి చేసి నాటుకోవాలి.
- నాటే ముందు చాళ్ళలో "క్లోరాంట్రనిలిప్రోల్" గుళికలు ఎకరాకు 9.0 కిలోలు లేదా ఫిప్రోనిల్ గుళికలు ఎకరాకు 10.0 కిలోలు చొప్పున వేయడం వలన పీక పురుగు,

చెదలు, వేరు లద్దె పురుగు నుండి పంటకు రక్షణ కల్పించ వచ్చు.

- ఫిబ్రవరి, మార్చిలో నాటిన తోటల్లో (120 రోజుల వయస్సులో) చాళ్ళ మధ్య మట్టిని పదునైన పారలతో త్రవ్వి మొక్క మొదళ్ళకు ఎగద్రోయడం వలన చెఱకు పడిపోకుండా ఉండి, ఏపుగా ఎదుగుటకు దోహదపడుతుంది.
- మార్చి మాసంలో నాటిన తోటలకు నీటి వసతిని బట్టి రెండవ దఫా నత్రజని మోతాదును తొలకరి వర్షాల తదుపరి చెఱకు నాటిన 90 రోజుల లోపుగా వేయాలి.

**డా॥ టి. చిత్కళా దేవి,** ప్రధాన శాస్త్రవేత్త (చెఱకు),
ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, అనకాపల్లి.
చరవాణి : 99896 25216




- వర్షాధారంగా పండించే మొక్కజొన్న పైరును విత్తుటకు జూన్ 15 నుండి జూలై 15 వరకు అనుకూల సమయం. జూన్ 15 నుండి జూలై 15 వరకు దీర్ఘకాలిక మరియు జూలై 15 నుండి జూలై ఆఖరు వరకు స్వల్పకాలిక రకాలను విత్తుకోవచ్చు. తగిన వర్షపాతం (50 మి.మీ. కన్నా ఎక్కువ) మరియు తగినంత పదును ఉన్నప్పుడు మాత్రమే విత్తుకోవాలి.
- వ్యవసాయ విశ్వవిద్యాలయం విడుదల చేసిన మధ్య కాలిక రకాలైన డి.హెచ్.ఎం. 117, డి.హెచ్.ఎం. 121 లేదా సిఫారసు చేయబడిన ప్రైవేటు సంకర రకాలను విత్తుకోవాలి. ఆయా ప్రాంతాలలో ప్రభలంగా ఉండే పంట సమస్యలను తట్టుకునే రకాలను ఎంపిక చేసుకోవాలి.
- ఎకరాకు ఎనిమిది కిలోల విత్తనం వాడాలి. ఏకరాకు 33,333 మొక్కల సాంద్రత ఉండేలా చూసుకోవాలి. విత్తిన 10 రోజుల తరువాత ఒత్తుగా మొక్కలు ఉన్న చోట ఒక మొక్కను మాత్రమే ఉంచి అదనంగా ఉన్న మొక్కలను తీసివేయాలి.
- వర్షాధారంగా పండించే మొక్కజొన్న పైరులో ఎకరాకు 80 కిలోల నత్రజని, 25 కిలోల భాస్వరం, 20 కిలోల పొటాష్ నిచ్చు ఎరువులు మరియు 20 కిలోల జింక్ సల్ఫేట్ (మూడు పంటల కొకసారి) అవసరం. తొలి దఫాగా 1/3 వ వంతు నత్రజని, మొత్తం భాస్వరం, సగం పొటాష్, మొత్తం జింక్ ఆఖరి దుక్కిలో వేసి కలియదున్నాలి. దుక్కిలో భాస్వరం మరియు జింక్ సల్ఫేట్ ఎరువులను ఒకేసారి వేయకూడదు.
- లోతుగా దుక్కులు దున్ని తయారు చేసిన పొలంలో 60 సెం.మీ. దూరంలో బోదెలను వేసుకోవాలి. బోదెకు ఒకవైపున 1/3 వ వంతు ఎత్తులో 20 సెం.మీ. దూరంలో విత్తుకోవాలి. బోదెలు కాలువల పద్ధతి పైరుకు నీరు అందించుటకు మరియు ఎక్కువైన నీటిని బయటకి తీయుటకు ఉపయోగపడుతుంది. విత్తిన తరువాత చేలో నీరు నిలిస్తే విత్తనం మొలకెత్తదు.
- ఎండుతెగులు ఆశించు భూములలో మొక్కజొన్న విత్తే ముందు ట్రైకోడెర్మా విరిడే అనే జీవ శిలీంద్రనాశక మందును కిలో విత్తనానికి 10 గ్రా. చొప్పున కలిపి విత్తన శుద్ధి చేయాలి మరియు 2 కిలోల ట్రైకోడెర్మా విరిడే మందును 100 కిలోలు బాగా మాగిన పశువుల ఎరువుతో కలిపి అభివృద్ధి పరిచి దుక్కిలో వేయాలి.
- విత్తిన 1-2 రోజులకు అట్రజిన్ 50% పొడి మందును ఎకరాకు 800-1200 గ్రా. 200 మి.లీ. నీటిలో కలిపి తేమ నేలపై పిచికారి చేయాలి. విత్తిన తరువాత పొలంలో నిరు నిలవకుండా చూడాలి. 30 రోజుల దశ వరకు పంటను అధిక తేమ నుండి కాపాడుకోవాలి. కత్తెర పురుగు ఉనికి మొక్కజొన్న మొలకెత్తిన తొలిదశ నుండి ప్రారంభమవుతుంది. మొదటి దశ గొంగళి పురుగులు ఆకులపై పత్రహరితాన్ని గోకి తింటూ రంధ్రాలను చేస్తుంది. మొక్క సుడిలో పురుగు విసర్జన ఎక్కువగా కనిపిస్తుంది. దీని నివారణకు తొలి దశలోనే 5% వేప గింజల కషాయం లేదా అజాడిరెక్టిన్ వేప సంబంధ మందులు పిచికారి చేయాలి. పురుగు తీవ్రతను బట్టి పంట 8-14 రోజుల దశలో ఎమామెక్టిన్ బెంజోయేట్ 5% ఎస్.జి. మందును 0.4 గ్రా. లీటరు నీటికి, పంట 15-21 రోజుల దశలో స్పైనిటోరం 11.7% ఎస్.సి. 0.5 మి.లీ. లీటరు నీటికి కలిపి ఆకుల సుడులు బాగా తడిచేటట్లు పిచికారి చేయాలి. రైతులు సామూహికంగా సస్యరక్షణ చర్యలు చేపడితే మంచి ఫలితాలు వస్తాయి.

**డా॥ ఐ. సుధీర్ కుమార్,**
శాస్త్రవేత్త (మొక్కల ప్రజనన శాస్త్రం) వ్యవసాయ పరిశోధనా స్థానం,
పెద్దాపురం. చరవాణి : 99597 92568




**పొలం తయారు చేసుకోవడం :** వేసవి వర్షాలకు నేలలో తేమ అనుకూలంగా ఉన్నప్పుడు 2-3 సార్లు భూమిని లోతుగా దున్ని పొలం తయారు చేసుకోవాలి. దీని వలన భూమి గుల్లబారి వర్షాకాలంలో వచ్చే వర్షపు నీరు భూమిలోకి బాగా ఇంకుతుంది. భూమిలోని పురుగులు మరియు రోగకారక శిలీంద్రాలు ఎండ పడటం వలన నశిస్తాయి. కోశస్థ దశలో ఉన్న పురుగులను, గొంగళి పురుగులను పక్షులు తింటాయి. పాత పంటల అవశేషాలను, మొదళ్ళను ఏరి కాల్చివేయడం వలన కాండమును ఆశించు పురుగులను నివారించుకోవచ్చును. దున్నే ముందు పశు వుల ఎరువును పొలంలో వేసి బాగా కలియదున్నాలి. భూమిని బాగా మెత్తగా దున్నడం వలన భూమిలో తేమ ఎక్కువ కాలం నిల్వ ఉండడమే కాకుండా పంట మొలక శాతం కూడా వృద్ధి చెందుతుంది.

**విత్తన సేకరణ :** అధిక దిగుబడినిచ్చే రకాలను ఎంపిక చేసుకొని విత్తనాలను సేకరించి పెట్టుకోవాలి.

**1. జొన్న :**

**రకాలు :** సి.యస్.వి. 10, సి.యస్.వి. 11, సి.యస్.వి. 13, సి.యస్.వి. 15, సి.యస్.వి. 17, సి.యస్.వి. 20 మరియు సి.యస్.వి. 23.

**హైబ్రిడ్స్ :** సి.యస్.హెచ్. 10, సి.యస్.హెచ్. 13, సి.యస్.హెచ్. 14, సి.యస్.హెచ్. 16, సి.యస్.హెచ్. 18, సి.యస్.హెచ్. 21, సి.యస్.హెచ్. 23, సి.యస్.హెచ్. 25 మరియు సి.యస్.హెచ్. 30.

**విత్తన శుద్ధి :** థయోమిథాక్సామ్ మందును 3 గ్రా. / కిలో విత్తనానికి కలిపి తర్వాత థైరమ్ / కాప్టాన్ 3 గ్రా. / కిలో విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలి.

**విత్తన మోతాదు :** ఎకరాకు 4 కిలోల విత్తనం సరిపోతుంది.

**విత్తు దూరం :** వరుసల మధ్య 45 సెం.మీ., వరుసలో మొక్కల మధ్య 12-15 సెం.మీ. దూరం ఉండేలా విత్తుకోవాలి.

**కలుపు నివారణ :** కలుపు మొక్కలను నివారించేందుకు అట్రాజిన్ 60% పొడి మందును ఎకరాకు 800 గ్రా. చొప్పున 250 లీటర్ల నీటిలో కలిపి విత్తిన వెంటనే లేదా 48 గంటలలోపు తడి నేలపై పిచికారి చేయాలి.

**ఎరువులు :** వర్షాధార పంటకు 24 కిలోల నత్రజని, 16 కిలోల భాస్వరం, 12 కిలోల పొటాష్ నిచ్చే ఎరువుల్ని వేయాలి. నీటి పారుదల పంటకు 32 కిలోల నత్రజని, 24 కిలోల భాస్వరం, 16 కిలోల పొటాష్ నిచ్చు ఎరువులను విత్తేటప్పుడు వేయాలి. నత్రజని ఎరువును 2 సమ దఫాలుగా విత్తేటప్పుడు ఒకసారి తరువాత మోకాలు ఎత్తు పైరులో వేయాలి.

**2. సజ్జ :**

**రకాలు :** ఐ.సి.యమ్.వి. 221, ఐ.సి.టి.పి. 8203, రాజ్ 171, ఐ.సి.యం.వి. 155, పి.సి. 612 మరియు ఎ.బి.వి. 04.

**హైబ్రిడ్స్ :** ఐ.సి.యమ్.హెచ్. 356, ఆర్.హెచ్.బి. 121, హెచ్.హెచ్.బి. 67, ఐ.సి.యమ్.హెచ్. 451.

**విత్తన మోతాదు :** ఎకరాకు 1.6 కిలోల విత్తనం సరిపోతుంది.

**విత్తన శుద్ధి :** 2 గ్రా. ఉప్పు ద్రావణంలో పది నిమిషాలు ఉంచి ద్రావణం పైన తేలిన శిలీంద్ర పదార్థాలను తీసివేయాలి. ఆరిన విత్తనానికి కిలో విత్తనానికి 6 గ్రా. మెటలాక్సిల్ 35 యస్.డి. చొప్పున కలిపి విత్తన శుద్ధి చేయాలి.

**విత్తు దూరం :** వరుసల మధ్య 45 సెం.మీ., మొక్కల మధ్య 12-15 సెం.మీ. దూరం ఉండేలా విత్తుకోవాలి.

**కలుపు నివారణ :** విత్తిన వెంటనే లేదా 2 రోజుల్లో అట్రాజిన్ 50% పొడి మందును ఎకరాకు 600 గ్రా. ల చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి తడి నేలపై పిచికారి చేయాలి.

**ఎరువులు :** వర్షాధార పంటకు విత్తేటప్పుడు 24 కిలోల నత్రజని, 12 కిలోల భాస్వరము, 8 కిలోల పొటాష్ నిచ్చే ఎరువులను వేయాలి. నీటి పారుదల పంటకు 32 కిలోల నత్రజని, 16 కిలోల భాస్వరం మరియు 12 కిలోల పొటాష్‌ను ఇచ్చే ఎరువులను వేయాలి. నత్రజని ఎరువును 2 సమ దఫాలుగా విత్తేటప్పుడు ఒకసారి, మోకాలు ఎత్తు పైరులో మరొక్కసారి వేయాలి.

**3. రాగి**

**రకాలు :** గోదావరి, శ్రీ చైతన్య, వకుళ, తిరుమల, గౌతమి, ఇంద్రావతి, వేగావతి, సువర్ణముఖి, గోస్థని మరియు సి.యఫ్.యం.వి. 4.

**విత్తన శుద్ధి :** కిలో విత్తనానికి 2 గ్రా. ట్రైసైక్లోజోల్ 75% డబ్ల్యు.పి. మందును కలిపి విత్తన శుద్ధి చేయాలి.

**విత్తన మోతాదు :** ఎకరాకు 2.5 కిలోల విత్తనంతో 5 సెంట్లలో

పెంచిన నారు ఎకరా పొలంలో నాటడానికి సరిపోతుంది. (వెదజల్లే పద్ధతికి ఎకరాకు 3-4 కిలోల విత్తనం సరిపోతుంది).

**విత్తు దూరం :** వరుసల మధ్య 15-20 సెం.మీ., మొక్కల మధ్య 10 సెం.మీ. దూరంగా ఉండేలా నాటుకోవాలి. 21 రోజుల వయస్సు గల నారును నాటుకోవాలి.

**కలుపు నివారణ :** నారు నాటడానికి ముందు పెండిమిథాలిన్ 3 మి.లీ. లేదా అలాక్లోర్ 5 మి.లీ. లీటరు నీటికి ఎకరా చొప్పున 200 లీటర్ల మందును తడినేలపై పిచికారి చేసి కలుపును నివారించవచ్చు.

**ఎరువులు :** ఎకరాకు 24 కిలోల నత్రజని, 12 కిలోల భాస్వరం, 8 కిలోల పొటాష్ నిచ్చు ఎరువులను నాట్లు వేసేటప్పుడు చల్లుకోవాలి. నత్రజని ఎరువును 2 సమ దఫాలుగా విత్తేటప్పుడు ఒకసారి మోకాలు ఎత్తు పైరులో మరొక్కసారి వేయాలి.

### 4. కొర్ర

**రకాలు :** సూర్యనంది, యస్.ఐ.ఏ. 3085, యస్.ఐ.ఏ. 3156, గరుడ, రేనాడు మరియు మహానంది.

**విత్తన శుద్ధి :** కిలో విత్తనానికి 2 గ్రా. కార్బండెజిమ్ లేదా 3 గ్రా. మాంకోజెబ్ కలిపి విత్తనశుద్ధి చేసుకోవాలి.

**విత్తన మోతాదు :** ఎకరాకు 3-4 కిలోల విత్తనం సరిపోతుంది.

**విత్తు దూరం :** వరుసల మధ్య 22.5 సెం.మీ. మరియు మొక్కల మధ్య 7.5 సెం.మీ. దూరంగా విత్తుకోవాలి మరియు అంతరకృషి చేయాలి.

**కలుపు నివారణ :** విత్తిన రెండు వారాలలోపుగా ఒత్తు మొక్కలను తీసివేయాలి, విత్తిన 20-25 రోజులలోపు దంతితో అంతరకృషి చేసి కలుపు మొక్కలను తీసివేయాలి. కలుపు నివారించేందుకు అట్రాజిన్ 500 గ్రా. లేదా బ్యూటక్లోర్ 750 మి.లీ. ఎకరానికి చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి విత్తిన వెంటనే 1-2 రోజులలోపు తడినేలపై పిచికారి చేయాలి.

**ఎరువులు :** ఎకరాకు 16 కిలోల నత్రజని, 8 కిలోల భాస్వరం విత్తేటప్పుడు ఆఖరి దుక్కిలో వేసి కలియదున్నాలి. నత్రజని ఎరువును 2 సమ దఫాలుగా విత్తేటప్పుడు ఒకసారి మోకాలు ఎత్తు పైరులో మరొక్కసారి వేయాలి.

**డా॥ యల్. మాధవీలత,**
సీనియర్ శాస్త్రవేత్త (మొక్కల ప్రజనన శాస్త్రం)
వ్యవసాయ పరిశోధనా స్థానము, పెరుమాళ్ళపల్లె.
చరవాణి : 94947 48603




- ఉత్తర కోస్తా ప్రాంతాలలో జూన్ నుండి జూలై చివరి వరకు, రాయలసీమ జిల్లాలలో జూలై నుండి ఆగష్టు మొదటి వారం వరకు వేరుశనగ పంట వర్షాధారంగా విత్తుకోవడానికి అనుకూలము, నీటి ఆధారం క్రింద ఏ సమయంలోనైనా విత్తుకోవచ్చు.
- వేరుశనగ విత్తుకోవడానికి ముందుగ మంచి రకం విత్తనాన్ని ఎంపిక చేసుకొని విత్తుకోవాలి.
- **అనువైన రకాలు :-** కదిరి మరియు తిరుపతి పరిశోధన స్థానాల నుండి విడుదల చేయబడిన రకాలు ఖరీఫ్ సాగుకు అనుకూలము.
- **కదిరి - 6 :** 105-110 రోజుల పంట కాలం, ఎకరానికి వర్షాధారంగా 720 - 920 కిలోల కాయ దిగుబడిని ఇస్తుంది, నూనె శాతం 48%.
- **కదిరి 7 మరియు 8 (బోల్డ్) :** ఇవి పెద్ద గుత్తి రకములు, పంట కాలం 120-125 రోజులు, ఎగుమతికి అనువైనవి, నీటి వసతి ఉన్న రైతాంగానికి అనుకూలం, ఎకరానికి 1600-2000 కిలోల కాయ దిగుబడిని ఇస్తాయి.
- **కదిరి-9 :** ఇది చిన్న గుత్తి రకం, 115-120 రోజుల పంట కాలం, 45 రోజుల వరకు బెట్టను మరియు పురుగులను, తెగుళ్ళను సమర్థవంతంగా తట్టుకుంటుంది, వర్షాధారంగా ఎకరానికి 800 - 1000 కిలోల కాయ దిగుబడిని ఇస్తుంది. పరిపక్వ నిద్రావస్థ 30 రోజులు. నూనె శాతం 52%.
- **ధరణి :** 105-110 రోజుల పంట కాలం. బెట్టను, పురుగులను మరియు తెగుళ్ళను తట్టుకుంటుంది. వర్షాధారంగా ఎకరానికి 800-1000 కిలోల కాయ దిగుబడినిస్తుంది.
- **కదిరి హరితాంధ్ర :** జాతీయ స్థాయిలో విడుదలైన చిన్న గుత్తి రకం, పంట కాలం 115 రోజులు, వర్షాధారంగా

ఎకరానికి 800-1000 కిలోల కాయ దిగుబడిని ఇస్తుంది, పంట చివరి వరకూ పచ్చగా వుండటం వలన పాడి రైతాంగానికి అనుకూలం.

- **కదిరి అమరావతి :** ఇది చిన్న గుత్తి రకం, 115-120 రోజుల పంటకాలం, బెట్టను మరియు పురుగులను మరియు కాండం కుళ్ళు వైరస్ తెగులును సమర్థవంతంగా తట్టుకుంటుంది, వర్షాధారంగా ఎకరానికి 800 - 1000 కిలోల కాయ దిగుబడిని ఇస్తుంది. పరిపక్వ నిద్రావస్థ 30 రోజులు, నూనె శాతం 50%.
- **కదిరి చిత్రావతి :** చిన్నగుత్తి రకం, ఆకుమచ్చ, కాండం కుళ్ళు, మొవ్వకుళ్ళు వైరస్, వేరుకుళ్ళు, రసం పీల్చు పచ్చదోమ, తామర పురుగులను తట్టుకుంటుంది. వర్షాధారంగా ఎకరానికి 800-900 కిలోలు కాయ దిగుబడిని ఇస్తుంది.
- **కదిరి లేపాక్షి :** చిన్నగుత్తి రకం, అకుమచ్చ తెగుళ్ళను, వైరస్ తెగుళ్ళను, రసం పీల్చే పురుగులను, ఆకు తినే పచ్చ, లద్దె పురుగులను తట్టుకుంటుంది. పంట కాలం 125 రోజులు. అధిక నూనె శాతం (51%), అధిక మాంసపుకృత్తులను కలిగి ఉంటుంది. తీవ్రమైన బెట్ట పరిస్థితులలో కూడా 600-800 కిలోల కాయ దిగుబడిని ఇస్తుంది. సాదారణ వర్షపాత పరిస్థితులలో ఎకరానికి 1400-1800 కిలోల కాయ దిగుబడిని ఇస్తుంది.
- **నిత్య హరిత :** పొట్టి రకం, 110-115 రోజుల పంట కాలం, అధిక శాతం 3 గింజల కాయలు, కొద్ది వరకు రసం పీల్చు పురుగులను తట్టుకుంటుంది. పరిపక్వ నిద్రావస్థ 20 రోజులు.
- **ధీరజ్ :** 100-105 రోజుల పంట కాలం, తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ దిగుబడిని ఇస్తుంది. అధిక వేడిని, అధిక చలిని కొంత వరకు తట్టుకుంటుంది. నీటి సదుపాయంతో ఖరీఫ్, రబీ సీజన్‌లలో సాగుకు అనుకూలం.
- **ప్రగతి :** 95-100 రోజుల పంట కాలం, పొట్టి రకం, అధిక నీటి వినియోగ సామర్థ్యం ఉన్న రకం, కాయలు నున్నగా, గింజలు ఆకర్షణీయంగా ఉంటాయి.
- విత్తే ముందు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసుకోవాలి. విత్తన శుద్ధి కొరకు ఒక కిలో విత్తనానికి 1. మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ 600 యఫ్.ఎస్. మందును 6 మి.లీ. నీటిలో కలిపి పట్టించిన అరగంట తరువాత 1.0 గ్రాము టెబ్యుకోనజోల్ 2 డి.యస్. లేదా 3 గ్రాములు మాంకోజెబ్ 75% డబ్ల్యు.పి. పొడి మందును లేదా 2 గ్రాముల స్ప్రింట్ పొడి మందు విత్తనాలకు పట్టించి విత్తుకోవాలి.
- విత్తుకొనే ముందు దుక్కిలో ఎకరానికి 4-5 టన్నుల సేంద్రియ ఎరువును వేయాలి, భూసారానికి అనుగుణంగా సూటి ఏరువులైన నత్రజని కొరకు యూరియా (18 కిలోలు), భాస్వరం కొరకు సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ (100 కిలోలు) మరియు పొటాష్ కొరకు మ్యూరేట్ అఫ్ పొటాష్ (35 కిలోలు) ను సిఫారసు చేసిన మోతాదులో అఖిరి దుక్కిలో వేసుకోవాలి. జింక్ సల్ఫేట్ ఎకరానికి 20 కిలోలు పైన తెలిపిన ఎరువులలో కలపకుండా వేరుగా చల్లుకోవాలి, కదిరి-7బోల్డ్, కదిరి అమరావతి, కదిరి చిత్రావతి, కదిరి లేపాక్షి రకాలకు పై ఎరువుల మోతాదును నీటి పారుదల క్రింద రెట్టింపు మోతాదులో వేసుకునట్లయితే అత్యధిక దిగుబడి సాధించవచ్చు.
- కాండం కుళ్ళు వైరస్ తెగులు ఆశించే ప్రాంతాల్లో పొలం చుట్టూ సజ్జ/జొన్నతో మేరసాళ్ళు (4-6 సాళ్లు) వేసుకోవాలి.
- వేరుశనగ విత్తే సమయంలో పొలంలో ఒక చదరపు మీటరుకు 33 మొక్కలు ఉండేటట్లుగా చూడాలి. విత్తన పరిమాణంను బట్టి ఒక ఎకరానికి 50-60 కిలోలు విత్తనాన్ని విత్తుకోవాలి. కదిరి లేపాక్షి రకానికి 32-35 కిలోల విత్తనాన్ని (30×15 సెం.మీ.) ఎడంగా విత్తుకోవాలి.
- మంచి విత్తనాలతో పాటు ముడతలు లేని చిన్న సైజు గింజలను కూడా విత్తనంగా వాడుకోవచ్చును.
- అంతర పంటగా కందిని 7:1 నిష్పత్తిలో (వేరుశనగ 7 సాళ్ళు : కంది 1 సాలు) విత్తుకొన్నట్లయితే మంచి లాభదాయకంగా ఉంటుంది.
- విత్తిన వెంటనే 48 గంటలు లోపల కలుపు నివారణకు "పెండిమిథాలిన్ 30% ఇ.సి." అనే కలుపు నాశిని 1.0 లీ. 200 లీటర్లు నీటిలో కలిపి ఒక ఎకరా నేలపై పిచికారి చేయాలి.

**డా॥ ఎ. ప్రసన్న రాజేష్**
ప్రధాన శాస్త్రవేత్త (వేరుశనగ), వ్యవసాయ పరిశోధనా స్థానం, కదిరి. చరవాణి : 94405 66582




- ఖరీఫ్ లో తొలకరి వర్షాలతో నేలను తయారు చేసుకున్నట్లైతే ఈ పంటను సరైన సమయంలో విత్తటానికి వీలవుతుంది.
- తేలికపాటి నేలల్లో జూన్ మరియు జులై మాసాల్లో; బరువు నేలల్లో ఆగష్టు రెండవ పక్షంలో విత్తుకోవచ్చు.
- ఈ పంట సాగుకు నీరు నిలువ ఉండని తటస్థ భూములైన ఎర్ర, చల్కా, ఇసుక, రేగడి మరియు ఒండ్రు నేలలు అనుకూలమైనవి. నేల ఉదజని సూచిక 6.5 – 8.0 ఉన్న నేలలు ఈ పంట సాగుకు అనుకూలమైనవి.
- ఈ పంట అధిక తేమను తట్టుకోలేదు కనుక మురుగు నీరు పోయే సౌకర్యం ఖచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలి.
- భూసార పరీక్షల ఆధారంగా పోషక యాజమాన్యం చేపట్టాలి. ఎకరాకు 3 టన్నుల చివికిన పశువుల ఎరువును విత్తే 2-3 వారాల ముందు వేయాలి. భాస్వరం మధ్యస్థం నుండి అధికంగా ఉన్న నేలల్లో భాస్వరం వెయకపోయిన దిగుబడులు ఏమాత్రం తగ్గవు.
- ఆఖరి దుక్కిలో 26 కిలోల యూరియా, 150 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ మరియు 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేసుకోవాలి.
- పంట సాగు చేస్తున్న పొలాల్లో కాని గట్లపై కాని వయ్యారి భామ కలుపు మొక్కను సమర్థవంతంగా నివారించగలిగితే నెక్రోసిస్ వైరస్ తెగులు ఉధృతిని అరికట్టవచ్చు. ఈ తెగులు అధికంగా సోకే ప్రాంతాలలో థయోమిథాక్సామ్ 4 గ్రా. లేదా ఇమిడాక్లోప్రిడ్ 5 గ్రా. కిలో విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేయాలి.
- ఎకరాకు 2 కిలోల విత్తనాన్ని బరువు నేలల్లో 60 సెం.మీ. × 30 సెం.మీ. దూరంలో; తేలిక నేలల్లో 45 సెం.మీ. × 20-25 సెం.మీ. దూరంలో విత్తుకోవాలి.

**డా॥ బి.వి. రవి ప్రకాష్ రెడ్డి,**
శాస్త్రవేత్త (మొక్కల ప్రజనన శాస్త్రం), చరవాణి : 99666 65434
**డా॥ కె. వెంకటరమణమ్మ,**
సీనియర్ శాస్త్రవేత్త (మొక్కల తెగుళ్ళ శాస్త్రం) చరవాణి : 99088 29618
ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, నంద్యాల.




- ఆముదము పంటను అన్ని రకాల నేలల్లో సాగు చేయవచ్చు. చవుడు నేలల్లో మరియు నీరు నిలువ ఉండే నేలల్లో పండించరాదు.
- ఖరీఫ్‌లో ఆముదము పంట సాగుకు జూన్ మరియు జులై మాసాలు చాలా అనుకూలమైనవి. తొలకరి వర్షాలు పడి నేలలో సరియైన తేమ శాతం ఉన్నప్పుడు కల్టివేటర్ లేక డిస్క్ నాగలితో ఒకసారి దున్ని గుంటకతో చదును చేసు కోవాలి.
- ఎకరానికి 2 టన్నుల పశువుల ఎరువును దుక్కిలో వేసి కలియ దున్నాలి. విత్తేటప్పుడు 12 కిలోల నత్రజని, 16 కిలోల భాస్వరం మరియు 12 కిలోల పొటాషియం ఇచ్చే సూటి ఎరువులను వేసుకోవాలి.
- రైతులు అధిక దిగుబడినిచ్చే రకాలు లేదా సంకర జాతి రకాలకై ఈ క్రింద ఇచ్చిన చిరునామాలను సంప్రదించగలరు. క్రాంతి, హరిత, కిరణ్, ప్రగతి సూటి రకాలను మరియు పి.సి.హెచ్.-111, పి.సి. హెచ్.-22 అను హైబ్రిడ్‌లను ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, పాలెం నుండి పొందవచ్చు. జ్యోతి, జ్వాల, డి.సి.ఎస్.-107 సూటి రకాలను మరియు డి.సి.హెచ్.-519, డి.సి.హెచ్.-177, ఐ.సి.హెచ్.-66 మరియు ఐ.సి.హెచ్.-5 సంకర రకాలను (హైబ్రిడ్) అఖిల భారత నూనె గింజల పరిశోధనా సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్ నుండి పొందవచ్చు.
- ఆముదం పంటను ఏక పంటగా వేసినప్పుడు నేలను బట్టి లేదా వర్షపాతాన్ని బట్టి సాధారణంగా ఒక ఎకరా పొలానికి సుమారుగా 2 కిలోల విత్తనం సరిపోతుంది.
- ఒక కిలో విత్తనానికి 3 గ్రా. థైరమ్ / కాప్టాన్ పొడి మందును కలిపి విత్తన శుద్ధి చేయటం వలన మొలక కుళ్ళు తెగులు (ఫైటోఫ్తోరా బైట్), ఆల్టర్నేరియా ఆకుమచ్చ తెగులు మరియు కొంత వరకు వడలు తెగులును అరికట్టవచ్చు. వడలు తెగులు ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో కిలో విత్తనానికి

3 గ్రా. కార్బండెజిమ్ లేదా 10 గ్రా. ట్రైకోడెర్మా విరిడితో విత్తన శుద్ధి చేయాలి.

- వర్షాధారంగా సాగు చేసినప్పుడు అధిక దిగుబడికై సిఫారసు చేసిన 90 × 60 సెం.మీ.ల కనీస దూరం పాటించాలి. డ్రిప్పు పద్ధతిలో లేటరల్‌కు లేటరల్‌కు మధ్య 120 సెం.మీ. దూరము, డ్రిప్పుకు డ్రిప్పుకు మధ్య దూరము 45 సెం.మీ. 4 లీటర్ల డిశ్చార్జి గల డ్రిప్పులు వాడి 2 $^{1}/_{2}$-8 గంటలు మూడు రోజుల కొకసారి నీటిని ఇస్తే మంచి దిగుబడులు సాధించవచ్చును.
- ఎద్దుల వెంట గొర్రుతో విత్తటం, బోదెల మీద చేతితో విత్తటం మామూలు పద్ధతి. అనంత విత్తు పరికరంతో ఆముదమును తక్కువ సమయంలో అధిక విస్తీర్ణంలో విత్తవచ్చు.
- ఆముదంలో అంతర పంటలుగా వేరుశనగ 1:5 నిష్పత్తిలో సజ్జ / జొన్న / గోరుచిక్కుడు / అలసంద పంటలు 1:2 నిష్పత్తిలో, కంది పంట 1:1 నిష్పత్తిలో వేయవచ్చు.
- విత్తిన 7-10 రోజులలో మొలక వస్తుంది. విత్తిన 15-20 రోజులకు కణుపుకు ఒకే మొక్క ఉండే విధంగా ఒత్తు మొక్కలను పీకి వేయాలి. అదే సమయంలో విత్తనం మొలవని చోట కొత్త గింజను విత్తుకోవాలి.

**డా॥ ఎ.వి.ఎస్. దుర్గాప్రసాద్,**
సీనియర్ శాస్త్రవేత్త (మొక్కల ప్రజనన శాస్త్రం),
చరవాణి : 99892 10879
**డా॥ వై. పవన్ కుమార్ రెడ్డి,** శాస్త్రవేత్త (సేద్య శాస్త్రం)
వ్యవసాయ పరిశోధనా స్థానం. అనంతపురము.
చరవాణి : 99669 70300




- మే నెలలో వేసిన నువ్వు మొలకెత్తి చిన్న మొక్కలుగా ఉంటుంది. మొక్కకి మొక్కకి మధ్య 15 సెం.మీ. దూరం ఉండేటట్లు ఎక్కువగా ఉన్న మొక్కలను తీసివేయాలి.
- విత్తిన 30 రోజులకు 8 కిలోల నత్రజని ఎరువును వేసి నీరుపెట్టాలి.
- విత్తిన 20, 25 రోజులప్పుడు గొర్రుతో అంతరకృషి చేయాలి.
- వెదజల్లిన నువ్వు పంటకు కూడా వీలైనంత వరకు కలుపు తీయించుకోవాలి.
- ఆకుమచ్చ తెగులు ఆశిస్తే, కార్బండెజిమ్ 1 గ్రా. లేదా మాంకోజెబ్ 3 గ్రా. లీటరు నీటికి చొప్పున కలిపి 15 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేయాలి.

**డా॥ టి. తులసీ లక్ష్మీ**
శాస్త్రవేత్త (సేద్య శాస్త్రం) మరియు అధిపతి,
వ్యవసాయ పరిశోధనా స్థానం, యలమంచిలి,
విశాఖపట్నం జిల్లా. ఫోన్ నెం. 89853 70076




- ప్రతి సంవత్సరం చాలా మంది రైతులు తమ పొలంలో కల్టివేటర్‌తో దుక్కి చేయడం వల్ల భూమి లోపల గట్టిపొర ఏర్పడడం జరుగుతుంది. కావున, రైతులు తమ పొలాన్ని చిజిల్ నాగలి లేదా సబ్ సాయిలర్‌తో సుమారు 45-70 సెం.మీ. మేర వాలుకు అడ్డంగా లోతు దుక్కులు ప్రతి 2 మీ. దూరంలో (2 సంవత్సరాలకు ఒకసారి) చేయడం వల్ల భూమి లోపల ఉన్న గట్టి పొర విచ్చిన్నమై, పడిన వర్షపు నీరు భూమి లోపలి పొరల్లోకి బాగా ఇంకిపోతుంది తద్వార మొక్క వేరు వ్యవస్థ నేల లోపలి పొరల లోనికి వ్యాపించి, అక్కడ ఉండే నిల్వ తేమను మరియు పోషకాలను గ్రహించి బెట్ట పరిస్థితులు వచ్చినప్పటికీ తట్టుకొని, అధిక దిగుబడులు పొందవచ్చు.

- తొలకరి వర్షాలు పడిన వెంటనే డిస్క్ నాగలి / రెక్కల నాగలి / 5 లేదా 7 రెక్కల బాతు కాళ్ళ నాగలితో గానీ వాలుకు అడ్డంగా లోతు దుక్కులు (సుమారు 30 సెం.మీ.) చేసినట్లయితే పడిన వర్షపు నీరు అంతా భూమిలోనికి ఇంకి పోతుంది. అంతే కాకుండా బహువార్షిక సమస్యాత్మక కలుపు మొక్కలైన తుంగ, గరిక వేర్లు, దుంపలు మరియు పురుగుల లార్వాలు, గుడ్లు భూమిపై చేరి ఎండ వేడిమికి గురై చనిపోతాయి.
- పశువులు ఉన్న రైతులు పశువుల ఎరువును ఒక ఎకరాకు సుమారు 4 టన్నులు పొలానికి తోలుకొని తరువాత దుక్కి దున్నవలెను.
- పంటల కోత అనంతరము గొర్రెలు, మేకలు ఉన్న చోట పొలంలో జీవాల మంద కట్టడం ద్వారా భూసారాన్ని పెంచవచ్చు.
- ఎర్ర నేలల్లో, జూన్ నెలలో ఋతుపవనాల రాక ప్రారంభమైన తర్వాత 7 నుండి 10 రోజుల్లో కనీసం 50 మి.మీ. వర్షము మరియు నల్లరేగడి నేలల్లో కనీసం 70 మి.మీ. వర్షము పడిన తరువాత మాత్రమే విత్తుకోవాలి.
- సాధారణంగా మన రాష్ట్రంలో వర్షాధారపు పండించే పంటలు పండించే కాలము జూన్ రెండవ వారంలో ప్రారంభమై, అక్టోబర్ చివరి వరకు ఉంటుంది. ఆయా ప్రాంతాలలో కురిసే వర్షము, భూమిలో నిల్వ ఉండే తేమను బట్టి, పంట కాల పరిమితి వర్షాధార ఎర్ర నేలల్లో 90-150 రోజులు, నల్ల రేగడి నేలల్లో 150 -180 రోజులు ఉంటుంది. పంట పెరుగుదల కాలాన్ని అనుసరించి రైతులు అనువైన పంటలు, పంటల సరళిని మరియు రకాలను ఎంపిక చేసుకున్నట్లయితే, బెట్ట పరిస్థితులు ఏర్పడినప్పుడు పంట నష్టం కొంతవరకు తగ్గే అవకాశం ఉంది.

**డా॥ బి. సహదేవ రెడ్డి**
ప్రధాన శాస్త్రవేత్త (మెట్ట వ్యవసాయం)
వ్యవసాయ పరిశోధనా స్థానం, అనంతపురము.
చరవాణి : 99896 25222




జూన్ మాసంలో రెండవ పక్షం నుండి నైఋతి ఋతుపవనాలు మొదలై సెప్టెంబరు మాసం వరకు విస్తరించి ఉండుట వలన వాటికి అనుగుణంగా పశుగ్రాస పంటల సాగు ప్రణాళికను క్రమ పద్ధతిలో పాటించడం వలన అధిక పచ్చిమేత దిగుబడి సాధించవచ్చును. జూన్ మాసంలో వర్షాలు తక్కువగా ఉన్నప్పుడు బెట్టను తట్టుకొని తక్కువ కాల పరిమితిలో మంచి పచ్చిమేత దిగుబడిని అందించే పశుగ్రాస సజ్జ పంటను తప్పనిసరిగా సాగు చేసుకోవాలి. పశుగ్రాస సజ్జలో ఒకటి కన్నా ఎక్కువ కోతలను ఇచ్చు రకాలను ఎంపిక చేసుకోవాలి. ఇందులో ప్రధానంగా తెలంగాణ రాష్ట్రం నుండి లభ్యమయ్యే టి.యస్.యఫ్.బి. 15-4, టి.యస్.యఫ్.బి. 15-8 రకాలను సాగు చేసుకొన వచ్చును. అలా మోతీ బాజ్రా, బెయిఫ్ బాజ్రా, జెయింట్ బాజ్రా రకాలను కూడా సాగు చేయవచ్చును. ఎకరాకు 2 నుండి 3 కిలోల విత్తనం సరిపోతుంది. తేలికపాటి నేలలలో అనగా ఎర్ర నేలలలో వరుసల మధ్య దూరం 30 సెం.మీ; నల్లరేగడి నేలలలో వరుసల మధ్య దూరం 30 సెం.మీ. ఉండేటట్లు విత్తుకోవాలి. నేల దుక్కిలో సగ భాగం యూరియా అనగా 30 కిలోలు మరియు 100 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, 15 కిలోల పొటాష్ ఎరువును (యం.ఓ.పి.) వేసుకోవాలి. భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా పైన తెలిపిన ఎరువుల మోతాదును మార్పు చేసి వేసుకోవడం వలన రైతులు వృధా ఖర్చును నివారించవచ్చును. అలాగే పంటను విత్తిన 48 గంటల లోపున అట్రాజిన్ కలుపు మందును ఒక లీటరు నీటికి 3 గ్రా. కలిపి పిచికారి చేసుకోవడం వలన పంట తొలి దశలో వచ్చే కలుపును సమర్థవంతంగా నివారించవచ్చును. వర్షాలు బాగా కోయునప్పుడు పశుగ్రాస జొన్న, మొక్కజొన్న పంటలను సాగు చేసుకొనవచ్చును.

**డా॥ యస్. తిరుమల రెడ్డి,** శాస్త్రవేత్త (సేద్య శాస్త్రం)
ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, తిరుపతి.
చరవాణి : 94920 73308

# విశ్వవిద్యాలయంలో లభించు విత్తనాలు

డా॥ యం. వెంకటరాములు, సీనియర్ శాస్త్రవేత్త (విస్తరణ); డా॥ ఎ. లలిత, సీనియర్ శాస్త్రవేత్త (విస్తరణ)
డా॥ ఎ. మనోజ్, శాస్త్రవేత్త (విస్తరణ), వ్యవసాయ సమాచార మరియు ప్రసార కేంద్రం, మరియు
డా॥ కె.ఎస్. పూర్ణిమ, అసోసియేట్ ప్రొఫెసర్ (విస్తరణ), సార్వత్రిక మరియు దూరవిద్యా కేంద్రం, లాం, గుంటూరు.

వ్యవసాయ & ఉద్యాన పంటలు మరియు పశువులకు సంబంధించిన నాణ్యమైన విత్తనాలు / బ్రీడ్‌లు లభించు వివిధ పరిశోధనా మరియు విస్తరణ కేంద్రాల వివరాలు ఈ క్రింద వివరించడం జరిగినది.

## I. ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని వివిధ పరిశోధనా & విస్తరణ కేంద్రాలలో లభించు విత్తనాలు

| వ. సంఖ్య | పరిశోధనా / విస్తరణ స్థానం / కళాశాల | పంట పేరు | విత్తనం పేరు | విత్తన తరగతి | ఫోన్ నెంబర్లు |
|---|---|---|---|---|---|
| 1. | వ్యవసాయ పరిశోధనా స్థానం, రాగోలు, శ్రీకాకుళం జిల్లా. | వరి | ఆర్.జి.ఎల్. 2537 | ప్రజననకారుని విత్తనం | 94905 45888<br>96181 86286 |
| | | | యం.టి.యు. 1121 | | |
| | | మినుము | ఎల్.బి.జి. 787 | ప్రజననకారుని విత్తనం<br>పునాది విత్తనం | |
| | | | జి.బి.జి. 1 | పునాది విత్తనం | |
| | | పెసర | ఐ.పి.యం. 2-14 | | |
| | | నువ్వులు | వై.ఎల్.యం. 66 | | |
| 2. | వ్యవసాయ పరిశోధనా స్థానం, ఆమదాలవలస, శ్రీకాకుళం జిల్లా. | గోగు | ఎ.యం.వి. 7 | పునాది విత్తనం &<br>ధృవీకరణ విత్తనం | 95050 70206 |
| | | | ఎ.యం.వి.9 | | |
| | | | ఎ.యం.వి. 8 | పునాది విత్తనం | |
| | | | ఎ.యం.వి. 10 | ప్రజననకారుని విత్తనం<br>& పునాది విత్తనం | |
| | | పెసర | ఐ.పి.యం. 2-14 | ప్రజననకారుని విత్తనం | |
| | | జనుము | ఎస్.యు.ఐ.ఎన్. 03 | ధృవీకరణ విత్తనం | |
| 3. | కృషి విజ్ఞాన కేంద్రం, ఆమదాలవలస. శ్రీకాకుళం జిల్లా. | వరి | యం.టి.యు. 1061 | పునాది విత్తనం | 99896 23822 |
| | | | యం.టి.యు. 1210 | | |
| | | | యం.టి.యు. 1121 | | |
| | | మినుము | ఎల్.బి.జి. 787 | ధృవీకరణ విత్తనం | |
| | | | జి.బి.జి. 1 | | |
| | | పెసర | ఐ.పి.యం. 2-14 | ధృవీకరణ విత్తనం | |
| 4. | వ్యవసాయ పరిశోధనా స్థానం, సీతమ్మపేట, శ్రీకాకుళం జిల్లా. | వరి | యం.టి.యు.1064 | పునాది విత్తనం | 94948 76139 |
| | | | యం.టి.యు. 1061 | | |
| 5. | వ్యవసాయ కళాశాల, నైరా, శ్రీకాకుళం జిల్లా. | వరి | యం.టి.యు. 1061 | పునాది విత్తనం | 73821 10225 |
| | | | యం.టి.యు. 1210 | | |
| | | | యం.టి.యు. 7029 | | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | | యం.టి.యు. 1224 | | |
| | | | బి.పి.టి. 5204 | | |
| | | | యం.టి.యు. 1121 | | |
| | | | యం.టి.యు. 1064 | | |
| | | కంది | ఎల్.ఆర్.జి. 52 | | |
| | | పెసర | ఐ.పి.యం. 2-14 | | |
| | | మినుము | ఎల్.బి.జి. 787 | | |
| | | నువ్వులు | వై.ఎల్.యం. 66 | | |
| | | గోగు | ఎ.యం.వి. 7 | ధృవీకరణ విత్తనం | |
| 6. | కృషి విజ్ఞాన కేంద్రం, రస్తకుంటుబాయి, పార్వతీపురం మన్యం జిల్లా. | జీడి మామిడి | బి.పి.పి. 8 | అంటు మొక్కలు | 87908 28484 |
| | | | బి.పి.పి. 9 | | |
| 7. | వ్యవసాయ పరిశోధనా స్థానం, విజయనగరం. విజయనగరం జిల్లా. | రాగి | ఇంద్రావతి | ప్రజననకారుని విత్తనం & పునాది విత్తనం | 85002 04565 |
| | | | వేగావతి | | |
| | | | శ్రీచైతన్య | ప్రజననకారుని విత్తనం | |
| 8. | కృషి విజ్ఞాన కేంద్రం, కొండెంపూడి, విజయనగరం జిల్లా. | వరి | యం.టి.యు. 1121 | పునాది విత్తనం | 99896 23984 |
| | | | యం.టి.యు. 1224 | ధృవీకరణ విత్తనం | |
| | | నువ్వులు | వై.ఎల్.యం. 66 | పునాది విత్తనం | |
| 9. | వ్యవసాయ పరిశోధనా స్థానం, యలమంచిలి, విశాఖపట్నం జిల్లా. | నువ్వులు | వై.ఎల్.యం. 11 | ప్రజననకారుని విత్తనం | 98492 75470<br>94411 80043 |
| | | | వై.ఎల్.యం. 17 | | |
| | | | గౌరి | | |
| | | | వై.ఎల్.యం. 66 | ప్రజననకారుని విత్తనం& పునాది విత్తనం | |
| 10. | ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, అనకాపల్లి విశాఖపట్నం జిల్లా | వరి | ఆర్.జి.ఎల్. 2537 | పునాది విత్తనం | 97040 74492<br>94409 77352 |
| | | | యం.టి.యు. 1224 | | |
| | | | యం.టి.యు. 1210 | | |
| | | రాగి | ఇంద్రావతి | | |
| 11. | ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, చింతపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లా. | రాజ్మా | సి.టి.పి.ఎల్. రెడ్ | నమ్మదగిన విత్తనం | 98481 89225 |
| | | వలిసెలు | జె.ఎన్.ఎస్. 28 | | |
| 12. | వ్యవసాయ కళాశాల, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా. | వరి | యం.టి.యు. 7029 | పునాది విత్తనం | 94401 92752 |
| | | కంది | ఎల్.ఆర్.జి. 52 | పునాది విత్తనం | 77027 44456 |
| | | మినుము | టి.బి.జి. 104 | నమ్మదగిన విత్తనం | 77027 44456 |
| | | పెసర | ఎల్.జి.జి. 607 | విడుదలకు సిద్ధంగా ఉన్న రకం | 94401 92752 |
| 13. | వ్యవసాయ పరిశోధనా స్థానం, పెద్దాపురం, తూర్పుగోదావరి జిల్లా. | రాగి | పి.ఆర్. 10-45 | ప్రజననకారుని విత్తనం | 99597 92568 |
| | | వరి | యం.టి.యు. 1318 | నమ్మదగిన విత్తనం | |
| | | మినుము | పి.యు. 31 | నమ్మదగిన విత్తనం | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | | ఎల్.ఆర్.జి. 904 | | |
| 14. | ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, మారుటేరు, పశ్చిమ గోదావరి జిల్లా. | వరి | యం.టి.యు. 1006 | ప్రజననకారుని విత్తనం | 93967 49370 70131 66054 |
| | | | యం.టి.యు. 1031 | | |
| | | | యం.టి.యు. 1032 | | |
| | | | యం.టి.యు. 1064 | | |
| | | | యం.టి.యు. 1140 | | |
| | | | యం.టి.యు. 1153 | | |
| | | | యం.టి.యు. 1155 | | |
| | | | యం.టి.యు. 1172 | | |
| | | | యం.టి.యు. 1190 | | |
| | | | యం.టి.యు. 1210 | | |
| | | | యం.టి.యు. 1223 | | |
| | | | యం.టి.యు. 1239 | | |
| | | | యం.టి.యు. 1281 | | |
| | | | యం.టి.యు. 2077 | | |
| | | | పి.ఎల్.ఎ. 1100 | | |
| | | | యం.టి.యు. 1280 | | |
| | | | యం.టి.యు. 1310 | | |
| | | | యం.టి.యు. 1273 | | |
| | | | యం.టి.యు. 1212 | | |
| | | | యం.టి.యు. 1321 | | |
| | | | యం.టి.యు. 1232 | | |
| | | | యం.టి.యు. 1061 | | |
| | | | ఐ.ఆర్. 64 | | |
| | | | యం.టి.యు. 1156 | | |
| | | | యం.టి.యు. 1075 | | |
| | | | యం.టి.యు. 1262 | ప్రజననకారుని విత్తనం& పునాది విత్తనం | |
| | | | యం.టి.యు. 3626 | | |
| | | | యం.టి.యు. 1224 | | |
| | | | యం.టి.యు. 1293 | | |
| | | | యం.టి.యు. 1318 | ప్రజననకారుని విత్తనం& నమ్మదగిన విత్తనం | |
| | | | యం.టి.యు. 1121 | నమ్మదగిన విత్తనం | |
| | | | యం.టి.యు. 7029 | | |
| | | | పి.ఎల్.ఎ. 1100 | | |
| | | | యం.టి.యు. 1273<br>యం.టి.యు. 1310 | | |
| | | | యం.టి.యు. 1271 | విడుదలకు సిద్ధంగా ఉన్న రకం | |
| | | | యం.టి.యు. 1282 | | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 15. | కృషి విజ్ఞాన కేంద్రం, ఉండి, పశ్చిమ గోదావరి జిల్లా. | వరి | యం.టి.యు. 1318 | నమ్మదగిన విత్తనం | 72002 59877 |
| | | | యం.టి.యు. 7029 | | |
| | | | యం.టి.యు. 3626 | | |
| | | | యం.టి.యు. 1293 | | |
| | | | యం.టి.యు. 1121 | | |
| | | మామిడి | | అంటు మొక్కలు | |
| | | బాదం | | | |
| | | బంతి | హైబ్రీడ్ పసుపు & ఆరెంజ్ | నారు మొక్కలు | |
| | | గులాబి | | మొక్కలు | |
| | | మందార | లోకల్ వెరైటి | | |
| 16. | వ్యవసాయ పరిశోధనా స్థానం, విజయరాయి, ఏలూరు జిల్లా. | కంది | ఎల్.ఆర్.జి. 41 | ప్రజననకారుని విత్తనం | 94916 69049 |
| 17. | వ్యవసాయ పరిశోధనా స్థానం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా. | వరి | యం.సి.యం. 100 (పాండురంగా) | పునాది విత్తనం | 94901 95904 |
| | | | యం.సి.యం. రైస్ 103 | నమ్మదగిన విత్తనం | |
| | | | యం.సి.యం. 109 | విడుదలకు సిద్ధంగా ఉన్న రకం | |
| | | | యం.సి.యం.125 | చిరు సంచుల దశలో ఉన్న రకం | |
| | | మినుము | ఎల్.బి.జి. 884 | నమ్మదగిన విత్తనం | |
| 18. | వ్యవసాయ పరిశోధనా స్థానం,గరికపాడు, ఎన్.టి.ఆర్.జిల్లా. | వరి | బి.పి.టి. 5204 | పునాది విత్తనం | 99898 53738 |
| | | కంది | ఎల్.ఆర్.జి. 133-33 | ధృవీకరణ విత్తనం | |
| | | మినుము | ఎల్.బి.జి. 884 | ధృవీకరణ విత్తనం & నమ్మదగిన విత్తనం | |
| 19. | కృషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు, ఎన్.టి.ఆర్. జిల్లా. | వరి | బి.పి.టి. 5204 | పునాది విత్తనం | 99896 23824 |
| 20. | వ్యవసాయ పరిశోధనా స్థానం, ఘంటశాల, కృష్ణా జిల్లా. | వరి | యం.టి.యు.1061 | ప్రజననకారునివిత్తనం & పునాది విత్తనం | 08671-254499<br>92488 38628<br>94936 11464 |
| | | | ఐ.ఆర్. 64 | ప్రజననకారుని విత్తనం | |
| | | మినుము | జి.బి.జి. 1 | ప్రజననకారుని విత్తనం& పునాది విత్తనం | |
| | | | ఎల్.బి.జి. 904 | విడుదలకు సిద్ధంగా ఉన్న రకం | |
| | | | ఎల్.బి.జి. 752 | పునాది విత్తనం | 94936 11464 |
| | | | ఎల్.బి.జి. 787 | | |
| 21. | కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటశాల, కృష్ణా జిల్లా. | వరి | యం.టి.యు. 1061 | పునాది విత్తనం | 80082 01253 |
| | | మినుము | ఎల్.బి.జి. 752 | | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | | ఎల్.బి.జి. 787 | | |
| 22. | చెఱకు పరిశోధనా స్థానం, ఉయ్యూరు, కృష్ణా జిల్లా. | వరి | యం.టి.యు. 1061 | పునాది విత్తనం | 94408 53095 |
| | | మినుము | ఎల్.బి.జి. 884 | నమ్మదగిన విత్తనం | 94911 05600 |
| 23. | వ్యవసాయ పరిశోధనా స్థానం, అమరావతి, పల్నాడు జిల్లా. | మినుము | ఎల్.బి.జి. 884 | నమ్మదగిన విత్తనం | 91821 15274 |
| | | కంది | ఎల్.ఆర్.జి. 105 | పునాది విత్తనం | |
| | | జీవన ఎరువులు (ద్రవ & పొడి రూపం) | రైజోబియం, అజోస్పైరిల్లమ్, అజోటోబాక్టర్, పి.ఎస్.బి. (ఫాస్ఫేట్ సాల్యుబులైజింగ్ బాక్టీరియా), కె.ఆర్.బి. (పొటాషియం రిలీజింగ్ బాక్టీరియా), వి.ఎ.యం. | | 99081 16699 |
| | | వరి | ఎల్.ఆర్.జి. 105 | పునాది విత్తనం | 90305 51865 |
| 24. | వ్యవసాయ పరిశోధనా స్థానం, జయంపురం, పల్నాడు జిల్లా. | వరి | జె.యం.పి. 132 | విడుదలకు సిద్ధంగా ఉన్న రకం | 94907 84669 |
| | | | బి.పి.టి. 5204 | ప్రజననకారుని విత్తనం | |
| | | | యం.టి.యు. 1010 | | |
| | | | యం.టి.యు. 7029 | | |
| | | | యం.టి.యు. 1001 | | |
| | | | బి.పి.టి. 5204 | పునాది విత్తనం | |
| | | కంది | ఎల్.ఆర్.జి. 52 | ప్రజననకారుని విత్తనం & పునాది విత్తనం | |
| | | | ఆశ | ప్రజననకారుని విత్తనం | |
| 25. | వ్యవసాయ పరిశోధనా స్థానం జంగమహేశ్వరపురం, పల్నాడు జిల్లా. | వరి | బి.పి.టి. 5204 | ప్రజననకారుని విత్తనం & పునాది విత్తనం | 81069 56111<br>94907 84669<br>91821 92015 |
| | | | యం.టి.యు. 7029 | ప్రజననకారుని విత్తనం | |
| | | | యం.టి.యు. 1010 | | |
| | | | యం.టి.యు. 1001 | | |
| | | | జె.యం.పి. 132 | చిరుసంచుల దశలో ఉన్న విత్తనం | |
| | | కంది | ఎల్.ఆర్.జి. 52 | ప్రజననకారుని & పునాది విత్తనం | |
| | | | ఆశ (ఐ.సి.పి.ఎల్. 87119) | ప్రజననకారుని విత్తనం | |
| 26. | ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, లాం, గుంటూరు జిల్లా. | మినుము | ఎల్.బి.జి. 752 | ప్రజననకారుని విత్తనం | 99896 25210 |
| | | | ఎల్.బి.జి. 884 | ప్రజననకారుని విత్తనం & నమ్మదగిన విత్తనం | 98483 52623 |
| | | | ఎల్.బి.జి. 904 | విడుదలకు సిద్ధంగా ఉన్న రకం | |
| | | | ఎల్.బి.జి. 932 | | |
| | | | టి.బి.జి. 104 | పునాది విత్తనం & ధృవీకరణ విత్తనం | |
| | | | ఎల్.బి.జి. 884 | నమ్మదగిన విత్తనం | |
| | | పెసర | ఎల్.జి.జి. 630 | విడుదలకు సిద్ధంగా | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | | | ఉన్న రకం | |
| | | | ఐ.పి.యం. 2-14 | ప్రజననకారుని విత్తనం& పునాది విత్తనం | |
| | | | ఎల్.జి.జి. 460 | ప్రజననకారుని విత్తనం | |
| | | | ఎల్.జి.జి. 607 | | |
| | | | ఎల్.జి.జి. 574 | | |
| | | | ఎల్.జి.జి. 607 | ధృవీకరణ విత్తనం & నమ్మదగిన విత్తనం | |
| | | | ఎల్.జి.జి. 607 | నమ్మదగిన విత్తనం | |
| | | | ఎల్.జి.జి. 574 | నమ్మదగిన విత్తనం | |
| | | కంది | ఎల్.ఆర్.జి. 223 | విడుదలకు సిద్ధంగా ఉన్న రకం | |
| | | | ఎల్.ఆర్.జి. 105 | ప్రజననకారుని విత్తనం | |
| | | | ఎల్.ఆర్.జి.133-33 | | |
| | | | ఎల్.ఆర్.జి. 52 | పునాది విత్తనం | |
| | | | ఎల్.ఆర్.జి. 105 | | |
| 27. | వ్యవసాయ పరిశోధనా స్థానం, బాపట్ల, బాపట్ల జిల్లా. | వరి | బి.పి.టి. 3291 | ప్రజననకారుని విత్తనం | 94417 21120 |
| | | | బి.పి.టి. 2270 | | |
| | | | బి.పి.టి. 2231 | | |
| | | | బి.పి.టి. 2295 | | |
| | | | బి.పి.టి. 2782 | | |
| | | | బి.పి.టి. 2595 | | |
| | | | బి.పి.టి. 2411 | | |
| | | | బి.పి.టి. 2595 | పునాది విత్తనం | |
| | | | బి.పి.టి. 2846 | విడుదలకు సిద్ధంగా ఉన్న రకం | |
| | | | బి.పి.టి. 2841 | | |
| | | | బి.పి.టి. 2766 | | |
| | | | బి.పి.టి. 2776 | | |
| 28. | వ్యవసాయ కళాశాల, బాపట్ల, బాపట్ల జిల్లా. | వరి | బి.పి.టి. 5204 | పునాది విత్తనం | 98852 80283<br>96035 46625<br>93478 51705 |
| | | | బి.పి.టి. 2782 | | |
| | | | బి.పి.టి. 2270 | | |
| | | | బి.పి.టి. 2595 | | |
| 29. | కృషి విజ్ఞాన కేంద్రం, దర్శి, ప్రకాశం జిల్లా. | మినుము | టి.బి.జి. 104 | ధృవీకరణ విత్తనం | 99896 23827 |
| 30. | ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, నంద్యాల, నంద్యాల జిల్లా. | శనగ | ఎన్.బి.ఇ.జి. 810 | నమ్మదగిన విత్తనం | 99964 77936<br>89199 59598 |
| | | | ఎన్.బి.ఇ.జి. 452 | | |
| | | | ఎన్.బి.ఇ.జి. 119 | | |
| | | | ఎన్.బి.ఇ.జి. 857 | | |
| | | | ఎన్.బి.ఇ.జి. 776 | | |
| | | వరి | ఎన్.డి.ఎల్.ఆర్. 7 | పునాది విత్తనం | 79814 15185<br>89199 59598 |
| | | | బి.పి.టి. 5204 | | |
| | | కొర్ర | ఎస్.ఐ.ఎ. 3156 | ప్రజననకారుని విత్తనం & | 99896 25208 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | | | పునాది విత్తనం | 79810 85507 |
| | | | రేనాడు | ప్రజననకారుని & నమ్మదగిన విత్తనం | |
| | | | సూర్యనంది | | |
| | | | ఎస్.ఐ.ఎ. 3085 | | |
| | | | మహానంది | | |
| | | ప్రొద్దుతిరుగుడు | ఎన్.డి.ఎస్.హెచ్.1012 | నమ్మదగిన విత్తనం | 99666 65434 |
| | | | ఐ.ఎస్.ఎఫ్. 764 | | |
| | | జొన్న | ఎన్.టి.జె. 5 | ప్రజననకారుని విత్తనం& పునాది విత్తనం | 99896 25208<br>70130 20221 |
| | | | ఎన్. 15 | ప్రజననకారుని విత్తనం & నమ్మదగిన విత్తనం | 70131 87311 |
| 31. | వ్యవసాయ పరిశోధనా స్థానం, నెల్లూరు, యస్.పి.యస్.ఆర్. నెల్లూరు జిల్లా. | వరి | ఎన్.ఎల్.ఆర్. 34449 | ప్రజననకారుని విత్తనం & నమ్మదగిన విత్తనం | 94903 27424 |
| | | | ఎన్.ఎల్.ఆర్. 3354 | | |
| | | | ఎన్.ఎల్.ఆర్. 33892 | | |
| | | | ఎన్.ఎల్.ఆర్. 40024 | | |
| | | | ఎన్.ఎల్.ఆర్. 4001 | | |
| | | | ఎన్.ఎల్.ఆర్. 3041 | | |
| | | | ఎన్.ఎల్.ఆర్. 145 | | |
| | | | ఎన్.ఎల్.ఆర్. 40054 | | |
| | | | ఎన్.ఎల్.ఆర్. 30491 | | |
| | | | ఎన్.ఎల్.ఆర్. 3186 | ప్రజననకారుని విత్తనం | |
| | | | ఎన్.ఎల్.ఆర్. 9674 | నమ్మదగిన విత్తనం | |
| | | | బి.పి.టి. 5204 | | |
| | | | ఎన్.ఎల్.ఆర్. 20084 | విడుదలకు సిద్ధంగా ఉన్న రకం | |
| | | | ఎన్.ఎల్.ఆర్. 3238 | | |
| 32. | వ్యవసాయ పరిశోధనా స్థానం, పొదలకూరు, యస్.పి.యస్.ఆర్. నెల్లూరు జిల్లా. | పెసర | డబ్ల్యు.జి.జి. 42 | పునాది విత్తనం | 97013 63780<br>94908 25239 |
| | | మినుము | టి.బి.జి. 104 | పునాది విత్తనం | |
| | | | పి.యు. 31 | ప్రజననకారుని విత్తనం | |
| 33. | కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూరు, యస్పియస్ఆర్ నెల్లూరు జిల్లా. | వరి | బి.పి.టి. 5204 | పునాది విత్తనం | 91213 52412 |
| 34. | వ్యవసాయ కళాశాల, మహానంది, కర్నూలు జిల్లా. | శనగ | ఎన్.బి.జి. 3 | ప్రజననకారుని విత్తనం | 83747 29292<br>99892 08210<br>94405 01197 |
| | | | ఎన్.బి.జి. 49 | | |
| | | వరి | బి.పి.టి. 5204 | పునాది విత్తనం | |
| | | కంది | ఎల్.ఆర్.జి. 52 | పునాది విత్తనం | |
| | | కుసుమ | ఐ.ఎస్.ఎఫ్. 764 | నమ్మదగిన విత్తనం | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 35. | వ్యవసాయ పరిశోధనా, స్థానం, ఊటుకూరు, డా॥ వైఎస్ఆర్ కడప జిల్లా | వేరుశనగ | కదిరి - 6 | ప్రజననకారుని విత్తనం | 94409 72870<br>74164 67796 |
| 36. | వ్యవసాయ పరిశోధనా స్థానం, కడప, వై.ఎస్.ఆర్. కడప జిల్లా | వేరుశగన | కె - 6 | ప్రజననకారుని విత్తనం | 74164 67796 |
| 37. | కృషి విజ్ఞాన కేంద్రం, ఊటుకూరు, డా॥ వైఎస్ఆర్ కడప జిల్లా | వేరుశనగ | కదిరి - 6 | ప్రజనన కారుని విత్తనం | 99896 23826<br>80968 88039 |
| | | నిమ్మ | పెట్లూరు సెలక్షన్ 1 | నారు మొక్కలు | 79817 20286 |
| 38. | వ్యవసాయ పరిశోధనా స్థానం, పెరుమాళ్ళపల్లె, తిరుపతి జిల్లా. | రాగి | వకుళ | ప్రజననకారునని విత్తనం | 99896 25227 |
| | | | తిరుమల | | |
| 39. | ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, తిరుపతి, తిరుపతి జిల్లా | వేరుశనగ | ధీరజ్ | పునాది విత్తనం & నమ్మదగిన విత్తనం | 99896 25209<br>94900 81470 |
| | | | నిత్యహరిత (టి.సి.జి.ఎస్. 1157) | | |
| | | | విశిష్ట (టిసిజి.ఎస్ 1694) | | |
| | | | కదిరి 6 | | |
| | | | కదిరి లేపాక్షి | | |
| | | మినుము | టి.బి.జి. 104 | పునాది విత్తనం & నమ్మదగిన విత్తనం | |
| | | కంది | టి.ఆర్.జి. 59 | పునాది విత్తనం & నమ్మదగిన విత్తనం | |
| 40. | ఎస్.వి. వ్యవసాయ కళాశాల, తిరుపతి, తిరుపతి జిల్లా. | వేరుశనగ | విశిష్ట టి.సి.జి.ఎస్. 1694 | ప్రజననకారుని విత్తనం | 94418 85637<br>0877-2248667 |
| | | కంది | టి.ఆర్.జి. 59 | పునాది విత్తనం | |
| | | స్వీట్ ఆరంజ్ | సాత్ గుడి | నారు మొక్కలు | |

## II. శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయం

| వ. సంఖ్య | పరిశోధనా / విస్తరణ స్థానం / కళాశాల | పశువు / జంతువు పేరు | బ్రీడ్ రకం | విత్తన తరగతి | ఫోన్ నెంబర్లు |
|---|---|---|---|---|---|
| 1. | పశు వైద్య కళాశాల, తిరుపతి జిల్లా | కోళ్ళు | వనరాజ | వనరాజ కోడి పిల్లలు | 94401 67225 |
| 2. | పశు పరిశోధనా స్థానం, లాం, ఫారం, గుంటూరు. | హైబ్రీడ్ నేపియర్ బాజ్రా | పక్ హాగ్ -1 / సూపర్ నేపియర్ | కణుపులు | 98493 97597 |
| | | నేపియర్ | రెడ్ నేపియర్ | | |

## III . డా॥ వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయంలోని వివిధ పరిశోధనా & విస్తరణ కేంద్రాలలో లభించు విత్తనాలు/ప్రవర్ధనం మొక్కలు

| వ. సంఖ్య | పరిశోధనా/విస్తరణ స్థానం / కళాశాల | పంట పేరు | విత్తనం పేరు | విత్తన తరగతి | ఫోన్ నెంబర్లు |
|---|---|---|---|---|---|
| 1. | ఉద్యాన పరిశోధనా స్థానం, పందిరిమామిడి, రంపచోడవరం, అల్లూరి సీతారామరాజు జిల్లా | జీడి మామిడి | బి.పి.పి. 5, బి.పి.పి.8 బి.పి.పి. 9, | అంటు మొక్కలు | 08864 243577<br>73826 33663<br>94916 88487<br>73826 33693 |
| | | మామిడి | బంగినపల్లి, రసాలు, కొత్తపల్లి కొబ్బరి, తోతాపురి, పునస, పందూరి మామిడి, అల్ఫాన్సో, రాయల్ స్పెషల్ | అంటు మొక్కలు | |
| | | నిమ్మ | పెట్లూరు సెలక్షన్ – 1 | నారు మొక్కలు | |
| 2. | కృషి విజ్ఞాన కేంద్రం, పందిరిమామిడి, రంపచోడవరం, అల్లూరి సీతారామరాజు జిల్లా | జీడి మామిడి | బి.పి.పి. 8, బి.పి.పి.10 | అంటు మొక్కలు | 08864 294099<br>73826 33693 |
| | | కరోండా | – | | |
| | | నిమ్మ | బాలాజీ | నారు మొక్కలు | |
| | | అన్నట్టో | – | | |
| 3. | ఉద్యాన పరిశోధనా స్థానం, అంబాజీపేట, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా | కొబ్బరి | గోదావరి గంగ (హైబ్రిడ్) ఈస్ట్‌కోస్ట్‌టాల్ (దేశవాళీ) | మొక్కలు | 73826 33653<br>94409 20018 |
| 4. | ఉద్యాన పరిశోధనా స్థానం, కొవ్వూరు, తూర్పు గోదావరి జిల్లా. | అరటి | తెల్ల చక్కెర కేళి, గ్రాండ్ నైన్, కర్పూర చక్కెర కేళి | టిష్యూకల్చర్ మొక్కలు | 73826 33659 |
| 5. | ఉద్యాన పరిశోధనా స్థానం, వెంకటరామన్న గూడెం, పశ్చిమ గోదావరి జిల్లా. | మామిడి | చిన్నరసం, కేసరి, తోతాపూరి, బంగినపల్లి, రాయల్ స్పెషల్ (పునస), పందూరివారి మామిడి, పెద్ద రసాలు, పంచదార కలశ కొత్తపల్లి కొబ్బరి, దసేరి, హైదర్, చెరకు రసం, హిమాయత్, అల్ఫెన్సో | అంటు మొక్కలు | 94921 85716 |
| | | సపోట | పాల, కలిపట్టి | | |
| | | పనస | పల్లూరు, సింగపూర్ | | |
| | | నిమ్మ | పెట్లూరు సెలక్షన్ 1 | | |
| 6. | మామిడి పరిశోధనా స్థానం, నూజివీడు, ఏలూరు జిల్లా. | మామిడి | చిన్నరసం, తోతాపూరి, బనేషాన్, చెరుకు రసం | – | 73826 33662 |
| | | కరోండా | పింక్ రకం | | |
| 7. | ఉద్యాన పరిశోధనా స్థానం, బాపట్ల, బాపట్ల జిల్లా. | జీడి మామిడి | బి.పి.పి.8, బి.పి.పి. 9 | అంటు మొక్కలు | 73826 33656 |
| 8. | ఉద్యాన పరిశోధనా స్థానం, యం.సి. ఫాం, మహానంది, నంద్యాల జిల్లా | జామ | అలహాబాద్ సఫేద్ | మొక్కలు | 73826 33690<br>94906 95704<br>94918 38866 |
| | | నిమ్మ | బాలాజీ | | |
| 9. | నిమ్మ పరిశోధనా స్థానం, తిరుపతి, తిరుపతి జిల్లా | నిమ్మ | బాలాజీ | నారు మొక్కలు | 73826 33671 |
| | | స్వీట్ ఆరంజ్ | సాత్‌గుడి | | |

## ఎన్.జి.ఒ. కృషి విజ్ఞాన కేంద్రాలలో లభించు విత్తనాలు :

| వ. సంఖ్య | పరిశోధనా / విస్తరణ స్థానం / కళాశాల | పంట పేరు | విత్తనం పేరు | విత్తన తరగతి | ఫోన్ నెంబర్లు |
|---|---|---|---|---|---|
| 1. | రాస్ కృషి విజ్ఞాన కేంద్రం, కరకంబడి, రేణిగుంట మండలం, తిరుపతి జిల్లా. | వేరుశనగ | టి.సి.జి.ఎస్. 1694 (విశిష్ట) | పునాది విత్తనం & ధృవీకరణ విత్తనం | 79810 70420 94922 50410 |
| | | నువ్వులు | వై.ఎల్.యం. 66 | | |
| | | వరి | ఆర్.ఎన్.ఆర్ 15048 | | |
| | | మునగ | పి.కె.యం. 1 | | 99088 36684 |
| | | లిల్లిపూలు | ప్రజ్వాల్ | | |
| | | టమాట | అర్కా సామ్రాట్ & అర్కా అబ్‌హెద్ | నారు మొక్కలు | 79810 70420 99088 36684 |
| | | మిరప | అర్కా యశస్వి, | | |
| | | | అర్కా హరిత, | | |
| | | | ఎల్.సి.హెచ్. 111, & ఇందాం 5 | | |
| | | వంకాయ | వి.ఎన్.ఆర్. 51 | | |
| | | | ఉజాలా | | |
| | | చామంతి | పూర్ణిమ తెలుపు | | |
| | | | పసుపు గోల్డ్ | | |
| | | బంతి | అర్కా అభి | | |
| | | | రాయల్ పసుపు | | |
| | | మునగ | పి.కె.యం. 1 | | |
| | | మామిడి | బనేషన్, నీలం & మల్లిక | అంటు మొక్కలు | 79810 70420 99088 36684 |
| | | నిమ్మ | బాలాజీ, పెట్లూరు సెలక్షన్ | | |
| | | మల్బరీ | వి 1 & జి 4 | నారు మొక్కలు | 79810 70420 86398 51546 |
| | | ఎర్రచందనం & శ్రీ గంధం | | | |
| | | మెడిసినల్ మొక్కలు (సర్పగంధ, అశ్వగంధ, స్టీవేయ, సరస్వతి, లెమన్ గ్రాస్ మొ॥) | | నారు మొక్కలు | |
| | | పెరటి కోళ్ళు | వనరాజా, కదక్‌నాథ్, అసిల్ | కోడి పిల్లలు | 79810 70420 91219 68292 |

# రాబోయే పంట కాలానికి విత్తన ఎంపికలో మెళకువలు

డా॥ సహజ దేవ, శాస్త్రవేత్త (సేద్య శాస్త్రం) మరియు డా॥ బి. సహదేవరెడ్డి, ప్రధాన శాస్త్రవేత్త (మెట్ట వ్యవసాయం) & అధిపతి, వ్యవసాయ పరిశోధనా స్థానం, అనంతపురం.

అధిక దిగుబడులు సాధించాలంటే నాణ్యమైన విత్తనం ఎంతో అవసరం. మంచి రకంతో పాటు సరైన యాజమాన్య పద్ధతులు పాటించినప్పటికి విత్తనం నాణ్యమైనది కాకుంటే దిగుబడులు బాగా తగ్గిపోతాయి. నాసి రకం విత్తనాలు, మొలక శాతం తక్కువగా ఉన్న విత్తనాలు ఎంచుకుంటే రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా రాక నష్టపోవాల్సి వస్తుంది. కేవలం నాణ్యమైన విత్తనము వాడటం వలన మాత్రమే 15-20% అధిక దిగుబడిని సాధించవచ్చు. పంట దిగుబడిలో దాదాపు 25-30% మేలైన రకాల మరియు నాణ్యమైన విత్తనాల ఎంపికపై ఆధారపడి ఉంటుంది. నాణ్యమైన విత్తనం ఎక్కువగా ఉండి, తాలుగింజలు మరియు జడ పదార్థాలు తక్కువగా ఉంటే భౌతిక స్వచ్ఛత ఎక్కువగా ఉందని అర్థం. విత్తన మొలక శాతం పొలంలో మొక్కల సాంద్రతను నిర్ణయిస్తుంది. నిర్దేశించిన మొలక శాతం కలిగిన విత్తనాలను నాటడం వల్ల సరైన మొక్కల సాంద్రతను పొందవచ్చు. విత్తనంలో తేమ శాతం తక్కువగా ఉంటే ఎక్కువ కాలం చీడపీడలు ఆశించకుండా ఆరోగ్యంగా ఉంటుంది. విత్తనంలో కలుపు గింజలు ఉంటే కలుపు ఉధృతి ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. కావున కలుపు గింజలు లేని విత్తనంను ఎంపిక చేసుకోవాలి. విత్తనంలో చీడపీడలు సోకిన విత్తనాలు ఉంటే అవి విత్తనం ద్వారా మొక్కలకు వ్యాప్తి చెంది పంటకు నష్టం కలిగిస్తాయి. పంటల్లో కల్తీలు పెరిగే కొద్ది దిగుబడి మరియు నాణ్యతా తగ్గుతాయి.

## విత్తన కొనుగోలులో పాటించవలసిన జాగ్రత్తలు :

- మంచి రంగు, బరువు, పరిమాణం కలిగిన విత్తనాలను నాణ్యమైన విత్తనంగా పరిగణిస్తారు. రంగు మారి, ముడతలు కలిగిన విత్తనాలకు మొలక సామర్థ్యం ఉండదు.
- విత్తనాన్ని వ్యవసాయ శాఖ నుండి అనుమతి పొందిన లైసెన్స్ ఉన్న డీలర్లు, గుర్తింపు పొందిన సంస్థల వద్దనే కొనుగోలు చేయాలి.
- విత్తనం కొనుగోలు చేశాక రసీదు ఖచ్చితంగా తీసుకోవాలి. విత్తనం సరిగా మొలక రాకున్న లేదా ఇతర సమస్యలున్నా రసీదు ఉన్నట్లైతే విత్తనం మార్చి తీసుకోవచ్చు. రసీదులో విక్రయదారుని సంతకం ఖచ్చితంగా ఉండాలి.
- విత్తనం కొనుగోలు చేసేటప్పుడు సంచులపైన విత్తనం గడువు తేదీ, లాట్ సంఖ్యలు, ధర, లేబుల్ నిర్ధారణ పట్టిక, కంపెనీ హాలోగ్రాములు ఉన్నాయో లేదో చూసుకోవాలి.
- రైతులు లేబుల్ పై ఉండే వివరాలను పరిశీలించాలి.
- లేబుల్ పై కనీస మొలక శాతము, కనీస జన్యు స్వచ్ఛత, గరిష్ట తేమ శాతం, ఏ ప్రాంతానికి మరియు ఏ కాలానికి అనువైనవి అన్న వివరాలు ఉండాలి.
- మొలక శాతం కొరకు పరీక్ష చేయబడిన తేదీ చూసుకోవాలి. పరీక్ష చేసిన తేదీ నుండి 9 నెలల కాల పరిమితి గల విత్తనాన్ని కొనవచ్చు.
- విత్తన ప్యాకెట్ పైన పంట, రకం యొక్క సమాచారం మరియు నాణ్యత ప్రమాణాలను సరి చూసుకోవాలి
- విత్తన సంచి సీలు సరిగా ఉంటేనే కొనుగోలు చేయాలి. సీలు తెరిచి ఉన్నా లేదా తెరిచి మళ్ళీ కుట్టినట్టు అనుమానం ఉన్న కొనుగోలు చేయకూడదు.
- నీలి రంగు లేదా తెల్ల ట్యాగు ఉంటే విత్తన ధృవీకరణ అధికారిచే సంతకము చేయబడి ఉండాలి.
- ఎటువంటి లేబుల్ లేని విత్తనము కొనకూడదు.
- గడువు తేదీ దగ్గరగా ఉన్న విత్తనాలను కొనుగోలు చేయకూడదు.
- చిరిగిన లేదా పాడైన విత్తన ప్యాకెట్లు లేదా డబ్బాలను కొనకూడదు.
- తేమ అధికంగా ఉన్న చోట పురుగు మందులు, సిమెంటు, ఎరువుల సంచుల దగ్గర సూర్యరశ్మి తగిలే విధంగా నిల్వ చేసిన విత్తనాలను కొనరాదు.
- లైసెన్సు లేని అపరిచిత వ్యక్తుల నుండి విత్తనాలను కొనుగోలు చేయకూడదు.
- ప్రభుత్వం నుండి అనుమతి లేని విత్తనాలను కొనరాదు.

ఈ విధంగా పైన తెలిపిన జాగ్రత్తలు పాటించి రైతులు నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసినట్లైతే అధిక దిగుబడులు పొందే అవకాశం ఉంటుంది.

మరింత సమాచారం కొరకు సంప్రదించాల్సిన ఫోన్ నెం : 72590 09930

# రైతు స్థాయిలో మొలక శాతం పరీక్షించే పద్ధతులు

డా॥ యస్. పల్లవి, శాస్త్రవేత్త (విస్తరణ శాస్త్రం); డా॥ యం. శంకరయ్య, కార్యక్రమ సమన్వయకర్త;
డా॥ టి. భరత్, శాస్త్రవేత్త (సేద్య శాస్త్రం); డా॥ టి. హిమబిందు, శాస్త్రవేత్త (ఉద్యాన శాస్త్రం) మరియు
డా॥ ఎ. రాములమ్మ, శాస్త్రవేత్త (కీటక శాస్త్రం); కృషి విజ్ఞాన కేంద్రం, కంపసాగర్, నల్గొండ.

రైతు సోదరులు సాగు చేసే వివిధ పంటలలో నాణ్యమైన విత్తనం యొక్క పాత్ర చాలా ముఖ్యమైనది. లాభసాటి పంటకు నాణ్యమైన విత్తనము ప్రధానం. కావున ప్రతి సంవత్సరం రైతు సోదరులు నాణ్యమైన విత్తనాన్ని ఎంపిక చేసుకొని లాభసాటి వ్యవసాయం చేయాలి. విత్తనం కొనుగోలు చేశాక మొలక శాతాన్ని పరిశీలించి నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉ ంటేనే విత్తుకోవాలి. మొలక శాతాన్ని లెక్కించడానికి నాలుగు పద్ధతులున్నాయి.


పెట్రిడిష్ పద్ధతి

**1. ట్రే పద్ధతి :** లావు గింజలైన ఆముదం, వేరుశనగ, ప్రత్తి విత్తనాలను ట్రే పద్ధతిలో పరీక్షించవచ్చు. ఒక ప్లాస్టిక్ ట్రేని గాని, కుండీని గాని ఇసుకతో నింపి 50-100 విత్తనాలను అంగుళం లోతుగా నిర్ణీత ఎడంలో విత్తాలి. ఇసుకను నీటితో తడుపుతూ ఉంటే 7-10 రోజుల్లో మొలకలు వస్తాయి. 50 లేదా 100 కు ఎన్ని మొలక లొచ్చాయో లెక్కించి శాతాన్ని తెలుసుకోవచ్చును. నిర్దేశించిన శాతం కన్నా తక్కువ మొలకలొస్తే నాణ్యత లోపించిన విత్తనాలుగా భావించాలి.

**2. గుడ్డలో మూటకట్టే పద్ధతి :** ఒక వంద విత్తనాలను తడి గుడ్డలో మూటకట్టి, ప్లేటులో పెట్టి తరచూ మూటను నీటితో తడుపుతూ ఉండాలి. మొలకలొచ్చాక లెక్కించి మొలక శాతాన్ని తెలుసుకోవచ్చును.

**3. పెట్రిడిష్ పద్ధతి :** వంగ, టమాట, మిరప వంటి చిన్న విత్తనాల మొలక శాతాన్ని ఈ పద్ధతి ద్వారా తెలుసుకోవచ్చు. పెట్రిడిష్‌లో బ్లాటింగ్ పేపరు అమర్చి నీటితో తడపాలి. దానిపై 50-100 విత్తనాలను అమర్చి మూత పెట్టాలి. తేమ ఆరిపోకుండా బ్లాటింగ్ పేపరును నీటితో తడుపుతూండాలి. మొలకెత్తిన గింజలను లెక్కించి మొలక శాతాన్ని సులభంగా తెలుసుకోవచ్చును.

**4. పేపరు టవలు పద్ధతి :** వరి, ప్రత్తి, ప్రొద్దు తిరుగుడు, జొన్న తదితర విత్తనాల్లో మొలక శాతాన్ని తెలుసుకోవడానికి ఈ పద్ధతి అనుకూలంగా ఉంటుంది. ముందుగా పేపరు టవలు లేదా మందపాటి వస్త్రాన్ని తీసుకొని నీటిలో తడపాలి. దీన్ని నేలపై / బల్లపై పరిచి వంద విత్తనాలను వరుస క్రమంలో అమర్చాలి. విత్తనాలపై మరో పేపరు టవలు గాని లేదా పలుచటి గుడ్డను గాని కప్పాలి. ఈ రెండింటిని చాపలా చుట్టి చివర్లను దారంతో కట్టి ఏటవాలుగా పెట్టాలి. అప్పుడప్పుడు నీటితో తడిపితే మొలకలొస్తాయి. మొలక శాతాన్ని లెక్కించేటప్పుడు కుళ్ళిపోయిన, మొలక రాని గట్టి విత్తనాలు బూజు పట్టిన, వేరు, కాండం పూర్తిగా అభివృద్ధి చెందని, బలహీనంగా ఉన్న మొలకలను పరిగణలోకి తీసుకోకూడదు.

**వివిధ పంటలలో నిర్దేశించబడిన విత్తన మొలక శాతం :**

• మొక్కజొన్న (సంకర రకాలు) లో 90%. • శనగలో 85%. • వరి, ఉలవలు, లూసర్న్, మొక్కజొన్న (సూటి రకాలు), కుసుమలు, నువ్వులలో 80%. • జొన్న, కంది, పెసర, మినుము, జీలుగ, అలసంద, సజ్జ, ప్రత్తి సంకరాలలో 75%. • ఆముదం, వేరుశనగ, ప్రొద్దుతిరుగుడు, సోయాచిక్కుడు, పొగాకు క్యాబేజి, ఉల్లి, మెంతి, తోటకూరలో 70%. • ప్రత్తి, బెండ, క్యాలీఫ్లవర్ లో 65%. • మిరప, దోస, బీర, పుచ్చ, సొరకాయ, పొట్లకాయ, పాల కూరలో 60%.

మరింత సమాచారం కొరకు సంప్రదించాల్సిన
ఫోన్ నెం : 73375 26313

# ఖరీఫ్‌లో చిరుధాన్య పంటల సాగుకు సూచనలు

డా॥ యల్. మాధవీ లత, సీనియర్ శాస్త్రవేత్త (మొక్కల ప్రజనన శాస్త్రం); డా॥ టి.యం. హేమలత, శాస్త్రవేత్త (తెగుళ్ళ శాస్త్రం) మరియు డా॥ యం. శాంతి ప్రియ, ప్రధాన శాస్త్రవేత్త (మొక్కల ప్రజనన శాస్త్రం); వ్యవసాయ పరిశోధనా స్థానము, పెరుమాళ్ళపల్లె.

ఇటీవల చిరుధాన్య పంటలపై అవగాహన పెరగడం వలన రైతులు చిరుధాన్య పంటలను సాగు చేస్తున్నారు. ఈ పంటలు ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకుని ఆహార భద్రతతో పాటు పోషణ భద్రతను సాధించడానికి ఉపయోగపడతాయి. ఖరీఫ్‌లో వర్షాధారంగా ఈ పంటల సాగు చేసి అధిక దిగుబడిని పొందడానికి పాటించవల్సిన ముఖ్యమైన సూచనలు.

**1. పంట :** జొన్న

**విత్తు కాలము :** జూన్ – జులై

**రకాలు :** పి.యస్.వి. 1, పాలె 2, సి.ఎస్.వి. 10, సి.ఎస్.వి. 11, సి.ఎస్.వి. 13, సి.ఎస్.వి. 15, శ్రీశైల

**హైబ్రిడ్స్ :** సి.ఎస్.హెచ్. 10, సి.ఎస్.హెచ్. 11, సి.ఎస్.హెచ్. 14, సి.ఎస్.హెచ్. 16, సి.ఎస్.హెచ్. 18, సి.ఎస్.హెచ్. 21, సి.ఎస్.హెచ్. 13, సి.ఎస్.హెచ్. 23, సి.ఎస్.హెచ్. 25 మరియు సి.ఎస్.హెచ్. 30.

**విత్తన మోతాదు :** ఎకరాకు 4 కిలోలు

**విత్తన శుద్ధి :** కిలో విత్తనానికి 3 గ్రా. ల థైరమ్ లేదా కాప్టాన్‌తో విత్తిన శుద్ధి చేయాలి. మొవ్వు ఈగను నివారించుకోవడానికి థయోమిథాక్సామ్ మందును (3 గ్రా. /కిలో విత్తనానికి) కలిపి విత్తనశుద్ధి చేయాలి.

**విత్తు దూరం :** విత్తనాన్ని వరుసల మధ్య 45 సెం.మీ., మొక్కల మధ్య 10–12 సెం.మీ. దూరం ఉండేలా విత్తాలి.

**ఎరువులు :** ఆఖరి దుక్కిలో ఎకరాకు 4 టన్నుల పశువుల ఎరువును పొలంలో వేసి కలియదున్నాలి. ఎకరానికి 70 కిలోల యూరియా, 100 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్‌లను వేయాలి. భాస్వరం, పొటాషియం ఎరువులను మొత్తం విత్తేటప్పుడు వేసుకోవాలి. నత్రజని ఎరువును రెండు సమ భాగాలుగా చేసుకొని సగభాగం విత్తేటప్పుడు మిగిలిన సగ భాగం పైరు మోకాలు ఎత్తు దశలో ఉన్నప్పుడు వేయాలి.

**అంతర పంటలు :** జొన్న పంటతో కంది / అలసంద / ప్రొద్దు తిరుగుడు / శనగ పంటలను 2 వరుసలు : 1 వరుస నిష్పత్తిలో సాగు చేయవచ్చు.




**కలుపు నివారణ మరియు అంతరకృషి :** అట్రాజిన్ 50% పొడి మందును ఎకరాకు 800 గ్రా. చొప్పున 250 లీటర్ల నీటిలో కలిపి విత్తిన వెంటనే లేదా 2 రోజుల్లోపు తడి నేలపై పిచికారి చేయాలి. విత్తిన 25–30 రోజులకు గుంటక లేదా దంతితో అంతరకృషి చేయాలి.

**సస్యరక్షణ :**

**మొవ్వు తొలుచు ఈగ :** నివారణకు కార్బోఫ్యూరాన్ 3 జి. గుళికలను ఎకరాకు 10 కిలోల చొప్పున విత్తేటప్పుడు సాళ్ళలో వేయాలి. 14, 21 రోజుల మొక్కలపై థయోడికార్బ్ 1.5 గ్రా. లేదా లామ్డాసైహలోత్రిన్ 2 మి.లీ. లీటరు నీటికి కలుపుకొని పిచికారి చేయాలి.

**కాండం తొలుచు పురుగు :** నివారణకు విత్తిన 25-35 రోజులలోపు 2 మి.లీ. మెటాసిస్టాక్స్ 25 ఇ.సి. మందును లీటరు నీటికి చొప్పున కలిపి పంటపై పిచికారి చేసుకోవాలి. నివారణకు కార్బోఫ్యూరాన్ 3 జి. గుళికలను ఎకరాకు 10 కిలోల చొప్పున విత్తేటప్పుడు సాళ్ళలో వేయాలి.



సజ్జ



రాగి

**2. పంట :** సజ్జ

**విత్తు కాలము :** జూన్ - జులై

**రకాలు :**

**కాంపోజిట్ రకాలు :** ఐ.సి.టి.పి. 8203, ఐ.సి.టి.పి. 221 రాజ్ 171, ఎ.బి.వి. 04.

**హైబ్రిడ్స్ రకాలు :** హెచ్.హెచ్.బి. 67, హెచ్.హెచ్.బి. 121 ఐ.సి.యం.హెచ్. 356

**విత్తన మోతాదు :** ఎకరాకు 1.6 కిలోలు

**విత్తన శుద్ధి :** విత్తనాలను 2% (20 గ్రా. ఉప్పు లీటరు నీటికి) కిలో విత్తనానికి 3 గ్రా. ల చొప్పున థైరమ్‌ను కలిపి విత్తనాన్ని శుద్ధి చేయాలి.

**విత్తు దూరం :** వరుసల మధ్య 45 సెం.మీ., వరుసలో మొక్కల మధ్య 12-15 సెం.మీ. దూరంలో విత్తాలి.

**ఎరువులు :** ఆఖరి దుక్కిలో ఎకరాకు 4 టన్నుల పశువుల ఎరువును పొలంలో వేసి కలియదున్నాలి. ఎకరానికి 52 కిలోల యూరియా, 75 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ మరియు 14 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్‌లను వేయాలి. మొత్తం భాస్వరం, పొటాషియం ఎరువులను విత్తే రోజు వేయాలి. నత్రజని ఎరువును రెండు సమ భాగాలుగా చేసి ఒక సగ భాగం విత్తేటప్పుడు, మిగిలిన సగ భాగం విత్తిన 30 రోజులకు వేయాలి.

**అంతర పంటలు :** సజ్జ పంటతో కంది / సోయాచిక్కుడు / ప్రొద్దు తిరుగుడు / వేరుశనగ పంటలను 2 వరుసలు : 1 వరుస నిష్పత్తిలో సాగు చేయవచ్చు.

**కలుపు నివారణ మరియు అంతరకృషి :** విత్తిన రెండు రోజులలోగా అట్రాజిన్ 50% పొడి మందును ఎకరాకు 600 గ్రా. చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి తడి నేలపై పిచికారి చేస్తే కలుపు మొక్కలను నివారించవచ్చు. విత్తిన 25-30 రోజులకు గుంటక లేదా దంతితో అంతరకృషి చేయాలి.

**సస్యరక్షణ :**

**వెర్రి తెగులు :** నివారణకు కిలో విత్తనానికి 6 గ్రా. మెటలాక్సిల్ (ఆప్రాన్) 35 ఎస్.డి. మందును కలిపి విత్తుకోవాలి. పంటలో తెగులు తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు 2 గ్రా. మెటలాక్సిల్ మందును లీటరు నీటికి కలిపి పంటపై పిచికారి చేసుకోవాలి. విత్తిన 21 రోజుల తర్వాత లీటరు నీటికి 1 గ్రా. రిడోమిల్ మందును కలిపి పిచికారి చేయాలి.

**త్రుప్పు మరియు అగ్గి తెగులు :** ఈ తెగుళ్ళు ఎక్కువగా ఆశించినప్పుడు లీటరు నీటికి 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా 1 గ్రా. కార్బండెజిమ్ చొప్పున కలిపి పైరుపై పిచికారి చేయాలి.

**3. పంట :** రాగి

**విత్తు కాలము :** జూన్ - జులై

**రకాలు :** వకుళ, తిరుమల, సువర్ణముఖి, వేగావతి, ఇంద్రావతి, గౌతమి

**విత్తన మోతాదు :** నాటే పద్ధతికి ఎకరాకు 3 కిలోల విత్తనంతో 5 సెంట్లలో పెంచిన నారు సరిపోతుంది. ఎకరాకు వెదజల్లే పద్ధతిలో 4 కిలోల విత్తనం కావాలి.

**విత్తన శుద్ధి :** కిలో విత్తనానికి 2 గ్రా. ట్రైసైక్లోజోల్ 75% డబ్ల్యు.పి. మందును కలిపి విత్తనశుద్ధి చేసినచో తొలిదశలో అగ్గి తెగులు రాకుండా నివారించవచ్చు.

**విత్తు దూరం :** వరుసల మధ్య 20 సెం.మీ., వరుసలో మొక్కల మధ్య 10 సెం.మీ. దూరంలో విత్తాలి.

**ఎరువులు :** ఆఖరి దుక్కిలో ఎకరాకు 4 టన్నుల పశువుల ఎరువును పొలంలో వేసి కలియదున్నాలి. ఎకరానికి 52 కిలోల యూరియాను, 100 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ మరియు 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్‌లను ఎకరాకు పొలానికి వేయాలి. నత్రజని ఎరువును రెండు సమ భాగాలుగా చేసి, సగ భాగం నాటే రోజు, మిగిలిన సగ భాగం నాటిన 30 రోజులకు పైపాటుగా వేయాలి.

**అంతర పంటలు :** రాగి పంటను 8:2 నిష్పత్తిలో కంది / చిక్కుడు / ప్రొద్దు తిరుగుడు / శనగ వంటి పైర్లతో అంతర పంటగా సాగు చేయవచ్చు.

**కలుపు నివారణ మరియు అంతరకృషి :** విత్తనం వేసేటప్పుడు లేదా నారు నాటిన తరువాత పెండిమిథాలిన్ 30% కలుపు మందును ఎకరాకు 600 మి.లీ. మందును 200 లీటర్ల నీటిలో కలిపి (3 మి.లీ. /లీ. నీటికి) పిచికారి చేసి కలుపును నివారించవచ్చు. నాటిన 25-30 రోజులకు వెడల్పాకు కలుపు మొక్కల నిర్మూలనకు ఎకరాకు 400 గ్రా. 2-4 డి సోడియం సాల్ట్ 80% పొడి మందును 200 లీటర్ల నీటిలో కలిపి (2 గ్రా. / లీ.) కలుపు మొక్కలపై పిచికారి చేయాలి.

**సస్యరక్షణ :**

**అగ్గి తెగులు :** నివారణకు మచ్చలు కనిపించినప్పుడు లీటరు నీటికి 0.5 గ్రా. ట్రైసైక్లోజోల్ 75% డబ్ల్యు.పి. మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. నారు నాటే ముందు బ్లైటాక్స్ మందును 3 గ్రా. లీటరు నీటికి చొప్పున కలిపి ద్రావణంలో నారును ముంచి శుద్ధి చేసి నాటుకుంటే పంటను మొదటి దశల్లో ఆశించే తెగుళ్ళ నుంచి కాపాడుకోవచ్చు. వెదజల్లే విత్తే పద్ధతిలో 2 గ్రా. ట్రైసైక్లోజోల్ 75% డబ్ల్యు.పి. మందును కిలో విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేయాలి.

**గులాబి రంగు పురుగు :** పురుగు ఆశించినప్పుడు లీటరు నీటిలో 2 మి.లీ. మెటాసిస్టాక్స్ 25 ఇ.సి. మందును లీటరు నీటికి చొప్పున కలిపి పంటపై పిచికారి చేసుకోవాలి.

**4. పంట :** కొర్ర

**విత్తు కాలము :** జూన్ - జులై

**రకాలు :** సూర్యనంది, ఎస్.ఐ.ఎ. 3085, ఎస్.ఐ.ఎ. 3156, గరుడ, రేనాడు.

**విత్తన మోతాదు :** ఎకరాకు 3-4 కిలోలు

**విత్తన శుద్ధి :** కిలో విత్తనానికి 2 గ్రా. కార్బండెజిమ్‌తో విత్తన శుద్ధి చేయాలి.

**విత్తు దూరం :** వరుసల మధ్య 20 సెం.మీ. వరుసలో మొక్కల మధ్య 10 సెం.మీ. దూరంలో విత్తాలి.

**ఎరువులు :** ఆఖరి దుక్కిలో ఎకరాకు 4 టన్నుల పశువుల ఎరువును పొలంలో వేసి కలియదున్నాలి. 18 కిలోల యూరియా, 50 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్‌ను విత్తేటప్పుడు వేసుకోవాలి. మరో 18 కిలోల యూరియాను విత్తిన 30 రోజులకు పైపాటుగా వేయాలి.

**అంతర పంటలు :** కొర్ర పంటతో వేరుశనగ పంటను 2 వరుసలు: 1 వరుస నిష్పత్తిలో, సోయాచిక్కుడు / ప్రత్తి / కంది పంటలను 5 వరుసలు : 1 వరుస నిష్పత్తిలో సాగు చేయవచ్చు.

**కలుపు నివారణ మరియు అంతరకృషి :** ఐసోప్రొట్యూరాన్ మందును ఎకరాకు 400 గ్రా. (2 గ్రా. లీటరు నీటికి) విత్తిన రెండు రోజులలోపు నేలపై పిచికారి వేయాలి. విత్తిన 20 రోజుల తర్వాత సాళ్ళలో గొర్రుతో ఎడసేద్యం చేయడం వలన కలుపు మొక్కలు రాకుండా నివారించవచ్చును.

**సస్యరక్షణ :**

**అగ్గి తెగులు :** నివారణకు కాప్టాన్ లేదా థైరమ్‌తో 3 గ్రా. కిలో విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేయాలి. లీటరు నీటికి కార్బండెజిమ్ 1 గ్రా. లేదా మాంకోజెబ్ 2.5 గ్రా. వారం రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేయాలి.

**వెర్రికంకి తెగులు :** నివారణకు 1 గ్రా. థైరమ్ లేదా కాప్టాన్ లేదా మెటలాక్సిల్ కిలో విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేయాలి. లీటరు నీటికి మెటలాక్సిల్ 1 గ్రా. లేదా మాంకోజెబ్ 2.5 గ్రా. కలిపి పంటపై పిచికారి చేయాలి.

మరింత సమాచారం కొరకు సంప్రదించాల్సిన
ఫోన్ నెం : 79819 29538

# మునగ సాగు లాభాలు బహు బాగు



డా॥ వై. మౌనిక, శాస్త్రవేత్త (ఉద్యాన శాస్త్రం);
డా॥ ఎమ్. మహదేవయ్య, శాస్త్రవేత్త (వాతావరణ శాస్త్రం);
డా॥ ఎన్. రమేష్ నాయక్, శాస్త్రవేత్త (కీటక శాస్త్రం) మరియు
డా॥ టి. సుజాతమ్మ, కార్యక్రమ సమన్వయకర్త,
కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసి.

**ద**క్షిణ భారతదేశంలో పెరటిలో పెంచే బహువార్షిక మొక్కగా మునగ ప్రముఖ స్థానాన్ని సంపాదించుకుంది. కానీ ప్రస్తుతం ఏకవార్షిక రకాలు అందుబాటులోకి రావడంతో రైతులు మునగకున్న డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని వ్యాపార సరళిలో ఈ పంట సాగుపై ఉత్సాహం చూపుతున్నారు. మునగలో ఎక్కువగా మాంసకృత్తులు, ఖనిజ లవణాలు, ఐరన్, భాస్వరం, కాల్షియం, విటమిన్-ఏ, సి లతో పాటు మరెన్నో ఔషధ గుణాలున్నాయి. ఆకుల నుంచి తీసిన రసానికి బాక్టీరియా నిరోధక గుణం ఉంది. దీనిలో ఔషధ గుణాలున్న కారణంగా కొన్ని ప్రాంతాల్లో ఆకుల గుజ్జును పండ్లపై పూతగా కూడా వాడతారు. మునగ గింజలను ఎండబెట్టిన తరువాత వీటి నుంచి నూనెను తీస్తారు. ఈ నూనెను బెన్ ఆయిల్ అంటారు. దీనిని వివిధ యంత్రాలలో జిగురు ప్రదార్థంగా వాడడం వలన దీనికి మంచి అంతర్జాతీయ మార్కెట్ ఉంది.

**రకాలు :** వార్షిక మునగ రకాలలో ముఖ్యంగా పి.కె.యం.-1, కె.యం.-1, జి.కే.వి.కె.-1,2,3 బాగా ప్రాచుర్యం పొందాయి.

**నేలలు :** నీరు ఇంకే స్వభావం గల అన్ని రకాల నేలలు అనుకూలం, అధిక సేంద్రియ ప్రదార్థం గల ఇసుక నేలలు శ్రేష్ఠం. నేలలు ఉదజని సూచిక 6.0-7.0 మధ్యన ఉంటే మంచిది.

**వాతావరణం :** మునగ ఉష్ణ మండలపు పంట, వేడి పొడి వాతావరణం బాగా అనుకూలం. అధిక చలిని, మంచుని తట్టుకోలేదు. 30-35$^0$ సెంటీగ్రేడ్ పగటి ఉష్ణోగ్రత గల ప్రాంతాలు అనుకూలం అయితే 40$^0$ సెంటీగ్రేడ్ కంటే ఉష్ణోగ్రత మించితే పూత రాలిపోతుంది.

**నర్సరీ :** వార్షిక మునుగను కొమ్మల ద్వారా ప్రవర్తనం చేయవచ్చు అయితే విత్తనం నాటు సాగు చేయడం సులువైన పద్ధతి. ఒక ఎకరాకు 250 గ్రా. విత్తనం కావాలి. ఒక కిలోకు సుమారు 2600-2700 విత్తనాలు వస్తాయి. నారు పెంచడానికి 4×9

అంగుళాల పాలిథీన్ సంచుల్లో ఎర్ర మట్టి, పశువుల ఎరువు, ఇసుక (2:1:1) నిష్పత్తిలో కలిపి నింపి వరుస క్రమంలో అమర్చుకోవాలి. సంచుల కింద సగం భాగంలో 4-6 రంధ్రాలు చేసి నీరు వెలుపలికి పోయేలా ఏర్పాటు చేయాలి. సంచులలోని మిశ్రమం అంతా తడిచేటట్లు నీరు పోయాలి. ఆరిన తరువాత ఒకొక సంచిలో ఒక విత్తనం చొప్పున 2 సెం.మీ. లోతులో నాటి పల్చగా నీరు పోయాలి. ప్రతి రోజు అవసరం మేరకు నీరు పోయాలి. గింజలు సేకరించి 2-3 నెలలలోపే విత్తాలి. ఆలస్యమైన కొద్ది మొలక శాతం తగ్గుతుంది. మొక్కలను సంచులలో 30-35 రోజులు పెంచిన తర్వాత ప్రధాన పొలంలో నాటుకోవాలి.

**నాటే విధానం :** పొలాన్ని 2 సార్లు దుక్కి దున్ని చదును చేయాలి. చేసిన తరువాత ఎకరాకు 10 టన్నుల పశువుల ఎరువు వేసి భూమిలో కలపాలి. పొలంలో 2.5×2.5 లేదా 3×2 మీటర్ల దూరంలో 45×45×45 ఘన సెం.మీ. గుంతలు తీయాలి. ఈ విధంగా తీస్తే ఎకరాకు 640-666 మొక్కలు నాటవచ్చు. ఇందులో 3×2 మీ. దూరంలో నాటడం వల్ల అంతర పంటలు సాగు చేయడానికి, దున్నడానికి, ఇతర అంతరకృషి పనులకు, మొక్కల పెరుగుదల, దిగుబడి పెరుగుతుంది. నాటేటప్పుడు వేర్లకు ఏ మాత్రం హాని కలిగించకుండా పాలిథిన్ సంచిని మాత్రమే తొలగించి మట్టితో సహా మొక్కలను గుంతలో నాటుకోవాలి లేదా గుంతకు 2 గింజలు చొప్పున 2 సెం.మీ. లోతులో నాటి నీరు పెట్టాలి. గింజలు మొలకెత్తిన తరువాత 30 రోజులకి ఏపుగా ధృడంగా ఉన్న ఒక మొక్కని ఉంచి రెండవ దానిని తీసివేయాలి. ఈవిధంగా నింపేటప్పుడు కూడా కొన్ని గింజలను పాలిథీన్ సంచులలో పెంచుకుంటే ఎక్కడైనా గింజలు మొలకెత్తకపోయినా లేదా మొలకెత్తిన గింజలు చనిపోవడం వల్ల ఖాళీలు ఏర్పడితే అక్కడ ఈ సంచుల్లోని మొక్కలను నాటి ఖాళీలను పూరించాలి. దీనివల్ల అన్ని మొక్కలు ఒకే దశలో అభివృద్ధి చెందుతాయి.

**నాటే కాలం :** మునగను జూన్-ఆగష్టు నెలలో నాటుకోవడం లాభాదాయకం అంటే సుమారుగా ఫిబ్రవరి - మార్చిలో కోతకు వస్తాయి.

**నీటి యాజమాన్యం :** నాటిన వెంటనే నీరు పెట్టాలి. నేల స్వభావాన్ని బట్టి వాతావరణ పరిస్థితులను బట్టి 7-10 రోజులకి ఒకసారి నీరు పారించాలి. మునగ కొంతవరకు నీటి ఎద్దడిని తట్టుకుంటుంది. కానీ పూత సమయంలో నీటిపారుదలలో ఒడిదుడుకులుంటే పూత రాలిపోతుంది. పూత కాపు సమయంలో 4-6 రోజులు ఒకసారి నీరు పెట్టుకుంటే మంచి దిగుబడులు పొందవచ్చు.

**ఎరువుల వాడకం :** మునగ మొండి జాతి మొక్కయినప్పటికీ అధిక దిగుబడులు పొందడానికి ఎరువులు అవసరం. ముఖ్యంగా మొక్కలు నాటేటపుడు గుంతలో 10 కిలోల పశువుల ఎరువులతో పాటు 250 గ్రా. వేపపిండి, 250 గ్రా. సూపర్ ఫాస్ఫేట్ వేయాలి. నాటిన 3,6,9 నెలలకు ఒక్కో మొక్కకు 100 గ్రా. యూరియా, 75 గ్రా. మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేసి నీరు పారించాలి.

**చిగుళ్ళు తుంచివేయడం :** మొక్కలు 3 అడుగులు పెరిగిన తరువాత పెరిగే కొన చివరలను తుంచి వేయాలి. దీనివల్ల పక్క కొమ్మలు అధికంగా వస్తాయి. పక్క కొమ్మలు కూడా 1-2 అడుగులు పెరిగే లోపల మళ్ళీ చిగుర్లు తుంచివేయాలి. దీనివల్ల పక్క కొమ్మలపైనా చిరుకొమ్మలు ఎక్కువగా పుట్టుకొచ్చి చెట్టు గుబురుగా పొట్టిగా ఏర్పడుతుంది. దీనివల్ల పూత ఎక్కువగా రావడానికి తద్వారా ఎక్కువగా కాయలు పొందడానికి అవకాశం ఏర్పడుతుంది. సస్యరక్షణ చర్యలకు పంట కోతకు సులువుగా ఉంటుంది. ఈ విధంగా చిరు కొమ్మలు తుంచి వేయడాన్ని పించింగ్ అంటారు. దీనివల్ల మునగలో అధిక దిగుబడులు పొందవచ్చు.

**అంతర పంటలు :** మునగలో మొక్కకు వరుసలకు మధ్య 8-10 అడుగులు దూరం ఉండడం వలన 4 నెలలు అంతర పంటలుగా, నీటి సౌకర్యం బట్టి ముల్లంగి, క్యారెట్, వంగ, బెండ, బీన్స్ వంటి కూరగాయలు కూడా సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చు.

**దిగుబడి :** మొక్కలు నాటిన 5-6 నెలలకు పూత ప్రారంభం అవుతుంది. గింజలు, కాయలు ముదరక ముందే లేతకాయలు కోయాలి. కోసిన వెంటనే నీడలో ఉంచి సంచులను నింపి మార్కెట్ కు తరలించాలి. ఒక మొక్క నుంచి ప్రతి పంటకు ఏప్రిల్ - సెప్టెంబరుకు సుమారు 200-250 కాయలు లభిస్తాయి.

మరింత సమాచారం కొరకు సంప్రదించాల్సిన
ఫోన్ నెం : 96032 93514

# కొబ్బరిలో ఆకుమచ్చ / ఆకు ఎండు తెగులు - సమగ్ర యాజమాన్యం

డా॥ వి. గోవర్ధన్ రావు, శాస్త్రవేత్త (తెగుళ్ళ శాస్త్రం); డా॥ బి. నీరజ, (తెగుళ్ళ శాస్త్రం);
డా॥ ఎన్.బి.వి. చలపతిరావు, ప్రధాన శాస్త్రవేత్త (కీటక శాస్త్రం); డా॥ వి. అనూష, శాస్త్రవేత్త (కీటక శాస్త్రం);
డా॥ ఎ. కిరీటి, శాస్త్రవేత్త (ఉద్యాన శాస్త్రం); డా॥ జి.కోటేశ్వరరావు, సహ పరిశోధకులు (ఉద్యాన శాస్త్రం);
డా॥ బి. శ్రీనివాసులు, ప్రధాన శాస్త్రవేత్త& అధిపతి; ఉద్యాన పరిశోధనా స్థానం; డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.

కల్పవృక్షంగా అభివర్ణించే కొబ్బరిని ప్రపంచంలో ఎక్కువగా పండించడంలో ఇండోనేషియా, పిలిప్పీన్స్ దేశాల తరువాత భారతదేశం మూడవ స్థానంలో ఉంది. భారత దేశంలో కేరళ, తమిళనాడు, కర్ణాటక మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు కొబ్బరిని ఎక్కువగా సాగు చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ ఉత్పాదకతలో దేశంలో ప్రధమ స్థానంలో ఉంది. మన రాష్ట్రంలో కొబ్బరిని సుమారుగా లక్ష హెక్టార్లలో సాగు చేస్తున్నారు. విస్తీర్ణంలో సగానికి పైగా డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, భీమవరం, ఏలూరు, కాకినాడ జిల్లాలలో ఉండి, మిగతా విస్తీర్ణం, శ్రీకాకుళం, అనకాపల్లి, విజయనగరం, కృష్ణా, గుంటూరు మరియు చిత్తూరు మున్నగు జిల్లాలలో ఉన్నది.

కొబ్బరి పంట దిగుబడిని గణనీయంగా తగ్గించే వివిధ కారణాలలో తెగుళ్ళు ముఖ్యమైనవి. కొబ్బరిలో ఆకుమచ్చ / ఆకు ఎండు తెగులును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా జంగారెడ్డి గూడెం గ్రామంలో 2019 వ సం॥లో డా॥ వై.యస్.ఆర్. హెచ్.యు. - ఉద్యాన పరిశోధన స్థానం, అంబాజీపేట శాస్త్రవేత్తలు గుర్తించడం జరిగింది.

### తెగులు వ్యాప్తి - వివరణ :

- లాసియోడిప్లోడియా థియోబ్రోమె అనే శిలీంధ్రం ఈ తెగులును కలుగజేస్తుంది. ఈ తెగులు శిలీంధ్ర బీజాల ద్వారా గాలిలో ఒక చెట్టు నుండి మరొక చెట్టుకు వ్యాపిస్తుంది. రాత్రి వాతావరణ ఉష్ణోగ్రతలు 28 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉండి, మంచు పడే వాతావరణంలో శిలీంధ్ర బీజాలు ఆకులపై మొలకెత్తి పత్రరంధ్రాల ద్వారా లోపలికి ప్రవేశిస్తాయి. కొబ్బరితో పాటు, ఆయిల్‌పామ్, వక్క, అలంకరణ మొక్కలు మొదలగు పామ్ జాతి మొక్కలకు ఈ తెగులు కలుగజేస్తుంది. తెగులు సోకిన ఆకులు ఎండిన తరువాత, క్రింద పడిన భాగాలు ప్రతికూల పరిస్థితులలో దాగి ఉండి, మరలా అనుకూల పరిస్థితులలో తిరిగి గాలి ద్వారా శిలీంధ్ర బీజాలు వ్యాప్తి జరుపుతాయి.
- సంకర రకాలలో, పొట్టి రకాలలో మరియు లేత మొక్కలలోను ఈ తెగులు ఎక్కువ గా కనిపిస్తుంది.
- ఈ తెగులు సంకర రకాలు మరియు పొట్టి రకాలు ఎక్కువగా సాగు చేస్తున్న ప్రాంతాలలో ఎక్కువగా గుర్తించడం జరిగింది. కేవలం సంవత్సర కాలంలో 5 నుండి 10 శాతం మొక్కలకు తెగులు వ్యాప్తి కనిపించింది.
- గాలి ద్వారా దూరంగా వ్యాపించడం వలన ఈ తెగులు త్వరగా వ్యాపిస్తుంది.
- ఈ తెగులు వలన నష్ట తీవ్రత 25 శాతం వరకు నమోదు జరిగింది.
- సర్పిలాకార తెల్లదోమ సోకడం వలన పొటాష్ మరియు ఇతర పోషక లోపాలు కారణంగా వత్తిడులకు గురి అయిన మొక్కలపై ఈ తెగులు ఎక్కువ తీవ్రతలో వ్యాపిస్తుంది.
- ఈ తెగులు ఉధృతి వేసవి కాలంలో అధికంగా ఉంటుంది.

### ఆకు ఎండు తెగులు లక్షణాలు :

- ఈ తెగులు బాహ్యావలయములోని ఆకు రెమ్మలపై చిన్న పొడ మచ్చలుగా ఏర్పడి, క్రమేపి లోపలి వలయములోని ఆకులకు విస్తరిస్తుంది.

# కొబ్బరిలో ఆకుమచ్చ / ఆకు ఎండు తెగులు - లక్షణాలు


తెగులు ఆరంభ దశ


తెగులు మధ్యస్థ దశ


తెగులు ఎక్కువగా ఆశించిన కొబ్బరి చెట్టు


తీవ్రంగా తెగులు ఆశించిన కొబ్బరి చెట్టు


తెగులు మొవ్వులోని పెరుగుదల భాగానికి వ్యాపించడం వలన చెట్టు చనిపోవుట


తెగులు మొవ్వులోని పెరుగుదల భాగానికి వ్యాపించడం వలన చెట్టు చనిపోవుట


తెగులు ఆశించిన కొబ్బరి కాయ


తెగులు ఆశించిన కొబ్బరి ఆకు మధ్య ఈనె


తెగులు ఆశించిన మొవ్వ భాగము


తెగులు ఆశించడం వలన కుళ్ళిన మట్ట కణజాలం


తెగులు ఆశించుట వలన కాయలు రాలిపోవుట


తెగులు ఆకు రెమ్మలనుండి మధ్య ఈనెకు వ్యాపించుట


తెగులు ఆశించిన నర్సరీ దశలోని మొక్కలు

- తెగులు సోకిన బాహ్యవలయములో ఆకు రెమ్మలు చివరి నుండి ఎండిపోవడం ప్రారంభమై, క్రమేపి మొత్తం ఆకు ఎండిపోవును.
- కొబ్బరి ఆకునుండి మధ్య ఈనెకు వ్యాపించిన తరువాత మట్టపై గోధుమ రంగు / పొగ చూరిన మచ్చలు ఏర్పడి, బలహీనపడి, క్రిందికి వ్రేలాడతాయి.
- తెగులు సోకిన కాయలపై గోధుమ రంగు పొడ మచ్చలు ఏర్పడి, ముచ్చిక చివరిభాగం నుండి లోపలికి వ్యాపించుట వలన కాయలు కుళ్ళి పోయి, రాలిపోతాయి.
- మట్ట ద్వారా పెరుగుదల భాగానికి ఆశించి, చెట్టు చనిపోయేలా చేయును.

**సమగ్ర యాజమాన్య పద్ధతులు :**

- తెగులు సోకిన ఆకులను చెట్టు నుండి వేరు చేసి కాల్చివేయాలి.
- తెగులు సోకిన కొబ్బరి తోటలలో ప్రతి సంవత్సరము చెట్టుకు 200 గ్రా. సూడోమోనాస్ ఫ్లోరిసెన్స్ టాల్క్ పొడిని, 50 కేజీల పశువుల ఎరువు మరియు 5 కేజీల వేపపిండిలో కలిపి వేసి, తగినంత నీరు అందించాలి. తేమ నిలువ ఉండుటకు మల్చింగ్ చేపట్టాలి.
- 2 మి.లీ., హెక్సాకొనజోల్ 100 మి.లీ. నీటిలో కలిపి 3 నెలలకు ఒకసారి వేరు ద్వారా 4 దఫాలుగా ఎక్కించాలి.
- లేత తోటలలో ఈ తెగులు ఆశించినట్లయితే, 2 మి.లీ. హెక్సాకొనజోల్ లేదా ప్రొపికొనజోల్ ఒక లీటరు నీటికి కలిపి, ఆకులు మొత్తం తడిచేలా 45 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేయాలి.
- సూడోమోనాస్ ఫ్లోరిసెన్స్ టాల్క్ పొడిని, బోర్డో మిశ్రమంతో కానీ లేదా ఇతర తెగులు మందులతో కలిపి వాడరాదు.
- తగిన సమయంలో నివారణ చర్యలు తీసుకొననిచో, ఈ తెగులు కొబ్బరి తోటలకు విపరీతంగా నష్టాన్ని కలిగిస్తుంది.
- సిఫారసు చేసిన మోతాదులో పొటాష్ ఎరువులు క్రమం తప్పకుండా వేస్తే మొక్కలలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

**సమగ్ర యాజమాన్య పద్ధతులు**



తెగులు సోకిన ఆకులను కత్తిరించుట



తెగులు సోకిన ఆకులను తగలబెట్టుట



తెగులు సోకిన చెట్లకు అధిక పీడన పంపుతో పిచికారి చేయుట



తెగులు సోకిన చెట్లకు వేరు ద్వారా మందు పెట్టుట



తెగులు సోకిన చెట్లకు సూడోమోనాస్ ఫ్లోరిసెన్స్ టాల్క్ పొడిని చెట్ల పాదులో వేయుట

మరింత సమాచారం కొరకు సంప్రదించాల్సిన ఫోన్ నెం : 94937 84286

# పెరటి కోళ్ళలో సంభవించే వ్యాధులు - నివారణ చర్యలు

డా॥ కె. నవీన, శాస్త్రవేత్త (పశువైద్య శాస్త్రం) మరియు
డా॥ జి.యస్. పాండురంగ, కార్యక్రమ సమన్వయ కర్త; కృషి విజ్ఞాన కేంద్రం, కలికిరి.

గ్రామీణ మరియు భూమిలేని కుటుంబాలలో పెరటి కోళ్ల పెంపకం సాధారణం మరియు లాభదాయకమైన వనరు ఎందుకంటే అతి తక్కువ మూలధన పెట్టుబడితో సాధ్యమైనంత తక్కువ సమయంలో అధిక ఆదాయాన్ని అందిస్తుంది. పెరటి కోళ్ళ పెంపకం సమతుల్యమైన ఆహారాన్ని అందివ్వడంతో పాటు అదనపు ఆదాయాన్ని ఇవ్వగలదు.

### ఆరోగ్య సంరక్షణ :

- ఈ పెరటి కోళ్ళు ఆరుబయట ఎక్కువగా సంచరిస్తూ ఉండడం వలన అంతర్గత పరాన్న జీవులు మరియు వ్యాధులు సోకే అవకాశాలు ఎక్కువ. తగిన సమయంలో టీకాలు మరియు మందుల వాడకంతో కోడి పిల్లల ఆరోగ్య పరిరక్షణ చేసుకున్నట్లయితే ఎక్కువ లాభాలను గడించవచ్చు.
- ఎక్కువ రోగ నిరోధక శక్తి కోసం మ్యారెక్స్ వ్యాధి, కొక్కెర తెగులు (రాణికేట్ వ్యాధి), అమ్మోరు లేదా మశూచి మొదలైన వాటికి వ్యతిరేకంగా టీకాలు వేయించాలి.
- స్కావెంజింగ్ స్వభావం కారణంగా అంతర్గత పరాన్నజీవుల ఉధృతి ఎక్కువ కావున క్రమం తప్పకుండా నట్టల నివారణ మందులను తాగించాలి.
- గ్రామీణ పౌల్ట్రీలో డీబీకింగ్ నిరుత్సాహపరచబడినప్పటికీ, ఎక్కువ సంఖ్యలో కోళ్ళను పెంచుతున్నట్లయితే గుడ్లు కొరకడం, వెంట్ పెక్కింగ్, ఈకలు లాగడం మొదలైన వాటిని నివారించడానికి డీబీకింగ్ చేయవచ్చు.
- త్రాగునీటి ద్వారా మందులు వాడుతున్నప్పుడు, కోడిపిల్లలు సాధారణంగా నాలుగు గంటల్లో (రోజుకు 100 పక్షులకు, ఆరు వారాలకు దాదాపు 6 లీటర్లు) వినియోగించే నీటిలో ఎంత మోతాదులో మందు కలపాలి అనే దానిపై పశు వైద్యుని సలహాను అనుసరించాలి.



### పెరటి కోళ్లలో సంభవించే వ్యాధులు - లక్షణాలు - నివారణ చర్యలు :

**వ్యాధి పేరు : అంతర పరాన్న జీవులు**

లక్షణాలు : కోళ్ళ పెరుగుదల, వ్యాధి నిరోధక శక్తి, గుడ్ల ఉత్పత్తి తగ్గడం. కోళ్ళు కుంటటం, పారుట మరియు మరణాల సంఖ్య ఎక్కువగా ఉంటుంది.

చికిత్స / నివారణ : 15 నుండి 20 రోజుల వయస్సు పిల్లల నుండి క్రమం తప్పకుండా నెలకి ఒకసారి పైపరైజిన్ సిట్రేట్ మందుని ఒక చెంచాడు అర లీటరు నీళ్ళలో కలిపి (10 కోళ్ళకు సరిపోతుంది) తాగించాలి.

**వ్యాధి పేరు : కొక్కెర తెగులు**

లక్షణాలు : రెట్ట ఆకుపచ్చగా ఉండి, నీళ్ళ లాగా వాసనతో పారడం. ముక్కు నుండి నీరు కారడం, వణకడం, తల మెడ ఒక వైపు వాలి ఉండడం.

చికిత్స / నివారణ : నివారణ అనేది టీకాల ద్వారా చేయాలి.

**వ్యాధి పేరు : తెల్ల పారుడు**

లక్షణాలు : కోళ్ళు నలతగా ఉండి ముడుచుకొని ఉంటాయి. రెట్ట తెలుపు లేదా పసుపు పచ్చ రంగులో ఉంటుంది.

చికిత్స / నివారణ : సల్ఫా లేదా ఫ్యూరాజోలిడిన్ లేదా టెట్రాసైక్లిన్

అనే మందుని చిటికెడు చొప్పున ఒక టీ గ్లాసు నీళ్ళల్లో కలిపి రోజుకు రెండు సార్లు ఇవ్వాలి.

**వ్యాధి పేరు : అమ్మోరు లేదా మశూచి**

లక్షణాలు : కోళ్ళ ముక్కు, కంటి రెప్పలు, దవడల పైన పొక్కులు వచ్చి ముక్కు నుండి, కంటి నుండి నీరు కారుతూ ఉంటుంది.

**టీకాలు చేసే పద్ధతి :**

| వయస్సు | టీకా పేరు | మోతాదు | ఇచ్చే విధానం |
|---|---|---|---|
| 1 వ రోజు | మ్యారేక్స్ వ్యాధి | 0.2 మి.లీ. | మెడ చర్మం కింద (ఎస్.సి.) |
| 5 వ రోజు | కొక్కెర వ్యాధి | ఒక చుక్క | కంటిలో |
| 14 వ రోజు | గంబొరొ | ఒక చుక్క | నోటిలో |
| 21 వ రోజు | మశూచి | 0.2 మి.లీ. | ఐ.యం./ఎస్.సి. ఇంజెక్షన్ |
| 28 వ రోజు | కొక్కెర వ్యాధి | ఒక చుక్క | కంటిలో |
| 9 వ వారం | కొక్కెర వ్యాధి | 0.5 మి.లీ. | ఎస్.సి. ఇంజెక్షన్ |
| 12 వ వారం | మశూచి | 0.2 మి.లీ. | ఎస్.సి. ఇంజెక్షన్ |

చికిత్స / నివారణ : చర్మంపై కురుపులకు పసుపు మరియు వేప నూనె మిశ్రమాన్ని పూతగా పూయాలి. నివారణ కొరకు టీకాలు వేయించాలి.

**వ్యాధి పేరు : కొరైజా వ్యధి**

లక్షణాలు : కోళ్ళ కంటి పొర ఎర్రగా మారి, కంటి నుండి ఎక్కువగా నీరు కారడం. శ్వాస కష్టంగా ఉండి, శ్వాస తీసుకునేటప్పుడు 'కీచు' మని శబ్దం రావడం. ముఖం, చర్మం క్రింద నీరు చేరి వాచి పోయి ముక్కు నుండి చిక్కటి జిగురు లాంటి స్రావాలు కారడం.

చికిత్స / నివారణ : స్ట్రెప్టోమైసిన్ ఇంజెక్షన్లు 3-5 రోజులు వాడాలి లేదా తీయాముటిన్ అనే మందును చిటికెడు ఒక టీ గ్లాసు నీళ్ళల్లో కలిపి రోజుకు 3-5 సార్లు తాగించాలి.

**వ్యాధి పేరు : కాక్సిడియా**

లక్షణాలు : వ్యాధి సోకిన కోళ్ళు నీరసంగా ఉండి, మంద నుండి ఒక ప్రక్కకు చేరుతాయి. రక్తంతో కూడిన విరోచనాలు, నిలబడి కునుకుతూ ఉండడం.

చికిత్స / నివారణ : నైట్రోఫ్యూరోజోన్, కాక్సిమార్, ఆంప్రోలియం తదితర మందులను వాడాలి.

మరింత సమాచారం కొరకు సంప్రదించాల్సిన
ఫోన్ నెం : 95028 88728

**గమనిక : రైతు సేవలో టోల్ ఫ్రీ నెంబర్లు**

| | | |
|---|---|---|
| ఫార్మర్స్ కాల్ సెంటర్ (ఆంగ్రూ) | : | 1800 425 0430 |
| ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్ (డా॥ వై.ఎస్.ఆర్. రైతు భరోసా కేంద్రం) | : | 155251 |
| కిసాన్ కాల్ సెంటర్ | : | 1800 180 1551 |
| ఉద్యాన శాఖ | : | 1800 425 2960 |
| శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విశ్వ విద్యాలయం | : | 1800 120 4209 |
| కిసాన్ సారథి | : | 1800 123 2175 లేదా 14426 |
| మత్స్య శాఖ | : | 1800 425 1188 |
| వాతావరణ సూచనలు (భారత ప్రభుత్వం) | : | 1800 180 1717 |

## జీవ నియంత్రణ పద్ధతులపై అవగాహన కార్యక్రమం

అల్లూరి సీతారామరాజు జిల్లా, కిలో గుండ గ్రామంలో తేది 12.04.2023 న గిరిజన ఉప ప్రణాళికలో క్యూ.ఆర్.టి. భాగంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, అనకాపల్లి వారు నిర్వహించిన జీవ నియంత్రణ పద్ధతులపై అవగాహన కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి డా॥ ఏ. విష్ణువర్ధన రెడ్డి గారు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డా॥ ఏ. విష్ణువర్ధన రెడ్డి గారు మాట్లాడుతూ సహజమైన వ్యవసాయ విధానాలను ఆచరించే గిరిజన రైతులకి జీవ నియంత్రణ పద్ధతులు ఎంతో ఉపయోగకరమని తద్వారా రైతులు సాగు ఖర్చులు తగ్గించుకొని కాలుష్యములేని వ్యవసాయ ఉత్పత్తులు పండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్యూ.ఆర్.టి. సభ్యులు, విశ్వవిద్యాలయ అధికారులు, శాస్త్రవేత్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రాల కార్యాచరణ ప్రణాళిక కార్యశాల

ఆంధ్రప్రదేశ్‌లోని ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, డా॥ వై.ఎస్.ఆర్. ఉద్యాన వన విశ్వవిద్యాలయం మరియు శ్రీ వెంకటేశ్వర పశు విజ్ఞాన విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రాలు రాబోయే 2023-24 సంవత్సరానికి అవలంబించవలసిన కార్యావరణ ప్రణాళిక సమావేశంను తేది 04-05, మే, 2023 న భారత వ్యవసాయ పరిశోధనా మండలి సంస్థ అయిన అటారి జోన్ × సంయుక్త ఆధ్వర్యంలో ఆర్.ఎ.ఆర్.ఎస్. లాం లో జరిగినది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా డా॥ ఏ. విష్ణువర్ధన రెడ్డి మరియు ముఖ్య అతిధిగా అటారి జోన్-× అధ్యక్షులు డా॥ షేక్. ఎన్. మీరా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిధులుగా ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు డా॥ ఏ. సుబ్బరామి రెడ్డి, పరిశోధనా సంచాలకులు డా॥ ఎల్. ప్రశాంతి, డా॥ వై.ఎస్.ఆర్. ఉద్యాన వన విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు డా॥ ఇ. కరుణ శ్రీ; శ్రీ వెంకటేశ్వర పశు విజ్ఞాన విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు డా॥ జి. వెంకటనాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అటారి శాస్త్రవేత్తలు, వివిధ పంటల ప్రధాన శాస్త్రవేత్తలు, పరిశోధనా సహ సంచాలకులు, కృషి విజ్ఞాన కేంద్రాల శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. ఈ కార్యచరణ ప్రణాళిక కార్యశాలలో విస్తరణ శాస్త్రవేత్తలు 2022-23 లో చేపట్టిన కార్యక్రమాలు మరియు 2023-24 లో చేపట్టబోయే కార్యాచరణ ప్రణాళికలపై చర్చించారు.

## వ్యవసాయ కళాశాల, రాజమహేంద్రవరంలో నూతన భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమం

వ్యవసాయ కళాశాల, రాజమహేంద్రవరంలో కళాశాల మరియు వసతి గృహాల నూతన భవనాల ప్రారంభోత్సవంను తేది 10.05.2023 న రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ అండ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రివర్యులు శ్రీ కె. గోవర్ధన్ రెడ్డి గారు ప్రారంభోత్సవం చేయగా, ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి డా॥ ఏ. విష్ణువర్ధన రెడ్డి గారు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శ్రీ కె. గోవర్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేసేలా విప్లవాత్మక మార్పులను తీసుకొస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోం మరియు విపత్తు యాజమాన్య శాఖామాత్యులు శ్రీమతి టి. వనిత; రాజ్యసభ సభ్యులు శ్రీ పి. సుభాష్ చంద్రబోస్; లోక్ సభ సభ్యులు, రాజమహేంద్రవరం శ్రీ యం. భరత్‌రామ్, ఎం.ఎల్.ఎ., రాజానగరం శ్రీ జె. రాజ; జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ డా॥ కె. మాధవిలత, ఐ.ఎ.ఎస్.; విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా॥ జి. రామారావు; డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డా॥ పి. సుధాకర్ మరియు ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, విశ్వవిద్యాలయ అధికారులు, ఆచార్యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రత్తిలో ప్రదర్శనా క్షేత్రాల నిర్వహణ సమావేశం

ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, లాం నందు తేది 10.05.2023 న వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ, భారత ప్రభుత్వం మరియు ఐ.సి.ఎ.ఆర్. -సి.ఐ.సి.ఆర్. నిర్వహించ తలపెట్టిన ప్రత్తిలో వ్యవసాయ పర్యావరణం మండలాలకనుగుణంగా సాంకేతిక లక్ష్యాలను వినియోగించి అధిక దిగుబడిని సాధించేందుకు ఎన్.ఎఫ్. ఎస్.యం. 2023-24 ను అమలు పరిచేందుకు సమీక్షా సమావేశంను నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి ముఖ్య అతిధిగా ప్రధాన కార్యదర్శి (పరిశ్రమలు మరియు చేనేత వస్త్రములు) శ్రీమతి కె.సునీత, ఐ.ఎ.ఎస్. పాల్గొనగా, అధ్యక్షులుగా విశ్వవిద్యాలయ పరిశోధనా సంచాలకులు డా॥ ఎల్. ప్రశాంతి; అతిధులుగా విస్తరణా సంచాలకులు డా॥ ఏ. సుబ్బరామిరెడ్డి, ఇతర అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలు - శాస్త్రవేత్తల సలహాలు

డా॥ ఏ. మనోజ్, శాస్త్రవేత్త (విస్తరణ)
వ్యవసాయ సమాచార మరియు ప్రసార కేంద్రం, గుంటూరు - 522 034

**వంశీకృష్ణ, శ్రీకాళహస్తి, తిరుపతి, తిరుపతి జిల్లా.**

**ప్ర. ఆముదంలో అధిక దిగుబడి ఇచ్చే రకాలు తెలియజేయండి?**

**జ.** ఆముదంలో ఐ.సి.హెచ్. 66, జి.సి.హెచ్. 8, పి.సి.హెచ్. 222, పి.సి.హెచ్. 111 అనే సంకర రకాలు ఎకరానికి 7-9 క్వింటాలు దిగుబడిని ఇస్తాయి. అదే సూటి రకాలైన ప్రగతి, హరిత రకాలు 5.5-7 క్వింటాలు వరకు దిగుబడిని ఇస్తాయి.

**శ్రీనీథ్ రెడ్డి, గద్వేల్, కర్నూలు జిల్లా.**

**ప్ర. జీవన ఎరువు వేమ్ యొక్క ప్రయోజనాలు, లభ్యత వివరాలు తెలియజేయండి ?**

**జ.** వేమ్ (ఫాస్ఫేట్ మొబిలైజింగ్ మైకోరైజో) మొక్కలకు నేలలో భాస్వరంతో పాటు, జింకు, కాపర్, సల్ఫర్, మాంగనీస్, ఇనుము వంటి సూక్ష్మపోషకాలను నీటితో సహ అందిం చును. వేమ్ వాడిన మొక్కలు నీటి ఎద్దడి తట్టుకోవడం, రోగ నిరోధక శక్తి పెంచుకోవడం జరుగుతుంది. భూమిలో నెమటోడ్ల బెడదను ఈ శిలీంధ్రం ద్వారా మొక్కలకు తప్పించవచ్చును. ఈ జీవన ఎరువుల కొరకు వ్యవసాయ పరిశోధనా స్థానం, అనంతరపురం మరియయు అమరావతి (99896 25222 & 90305 51865) వారిని సంప్రదించ గలరు.

**విజయశంకర్, చత్తీస్‌ఘడ్.**

**ప్ర. వరి రకం యం.టి.యు. 1001 రకం లక్షణాలు, లభ్యత వివరములు తెలియజేయండి ?**

**జ.** విజేతగా పిలవబడుతున్న వరి రకం యం.టి.యు. 1001 ఖరీఫ్ మరియు రబీ కాలానికి అనుకూలంగా ఉంటుంది. పంట కాలం ఖరీఫ్‌లో 135 రోజులు కలిగి ఎకరానికి 25 క్వింటాలు మరియు రబీలో 125 రోజులు కలిగి ఎకరానికి 35 క్వింటాలు దిగుబడి ఇస్తూ సుడిదోమను మరియు అగ్గి తెగులును సమర్థవంతంగా తట్టుకుంటుంది. చేనుపై పడిపోదు కాని జింకు లోపాన్ని తట్టుకోలేదు.

**అర్జున్ కుమార్, ముదునూరు, వై.ఎస్.ఆర్.కడప జిల్లా.**

**ప్ర. డ్రోన్‌పై ఎవరైన శిక్షణ తీసుకోవచ్చా? ఎటువంటి అర్హతలు కావాలో వివరించండి ?**

**జ.** ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, గుంటూరు ఆధ్వర్యంలో డ్రోన్‌పై 5 రోజులు మరియు 12 రోజులు శిక్షణలను నిర్వహిస్తున్నారు. శిక్షణ తీసుకోవాలనే ఆశక్తి ఉన్న అభ్యర్థులు తప్పని సరిగా 10 వ తరగతి చదివి 2 సం॥ ఇంటర్మిడియేట్ లేదా డిప్లమోకి సమానమైనవి చేసి ఉండాలి మరియు భారత పాస్‌పోర్ట్ ఖచ్చితంగా కలిగి ఉండాలి. మరిన్ని వివరాలకు మీ మండల వ్యవసాయ అధికారిని గాని లేదా విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌ను www.angrau.ac.in ను సంప్రదించగలరు.

**వెంకటేశ్వరరావు, చింతలపాడు, ఇంకోలు, బాపట్ల జిల్లా.**

**ప్ర. అల్లం ఏ నేలల్లో పండించవచ్చో తెలియజేయండి ?**

**జ.** అల్లం పండించుటకు ఎర్ర, చల్క, గరప నేలలు అనుకూలం. బరువైన బంకమట్టి నేలలు, నీరు నిలిచే నేలలు పనికిరావు. అల్లం వేర్లు మరియు దుంపలు 25 సెం.మీ. లోతులో విస్తరించి ఉంటాయి కనుక 30 సెం.మీ. లోతు గల సారవంతమైన గుల్ల నేలలు అనుకూలం. ఉదజని సూచిక 6-6.5 ఉన్న నేలల్లో దిగుబడి అధికంగా ఉంటుంది.

**గణపతి, దుములూరు, ఇబ్రహీంపట్నం, ఎన్.టి.ఆర్.జిల్లా.**

**ప్ర. మొక్కజొన్న రకం డి.హెచ్.యం. 117 మరియు మినుము రకం టి.బి.జి. 104 లభ్యత వివరములు తెలియ జేయండి?**

**జ.** డి.హెచ్.యం. 117 రకం మొక్కజొన్న పరిశోధనా స్థానం, రాజేంద్రనగర్, హైదరాబాద్, తెలంగాణను సంప్రదించగలరు మరియు మినుము రకం టి.బి.జి. 104 రకం కొరకు తిరుపతి, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం (99896 25209) ను సంప్రదించగలరు.

**శ్రీధర్, అగ్రహారం, ముమ్మడివరం, డా॥ అంబేద్కర్ కోనసీమ జిల్లా.**

**ప్ర. వేసవిలో పశువుల మేతను చేపట్టవలసిన యాజమాన్యం తెలియజేయండి ?**

**జ.** బహువార్షిక పశుగ్రాస గడ్డిజాతి రకాలైన హైబ్రీడ్ నేపియర్, సూపర్ నేపియర్, కో 5 వంటి రకాలు సాగు చేసి పచ్చిమేతను అందించవచ్చు. పశువులలో పాల దిగుబడి తగ్గకుండా పచ్చిమేతతో పాటు పాతరగడ్డి, ఎండు గడ్డి కూడ సమతూకం లో అందించాలి. పాతరగడ్డిని మొక్కజొన్న, జొన్న పంటల ద్వారా తయారు చేయాలి. ఎండుగడ్డిని వరి, వేరుశనగ, ఉలవపొట్టు, జనుము వంటి పంటలు ఉపయోగించుకొని నీడలో ఆరబెట్టుకొని తయారు చేయాలి.

**నాగేశ్వరరావు, రావినూతల, బాపట్ల జిల్లా.**

**ప్ర. ఎల్.సి.ఎ. 643 రకం యొక్క లక్షణాలు, లభ్యత వివరాలు తెలియజేయండి ?**

**జ.** ఎల్.సి.ఎ. 643 సూటి రకాలలో ముదత రకం. ఎకరానికి 25-30 క్వింటాలు దిగుబడి ఇస్తూ పంటకాలం 160-180 రోజులు కలిగి ఉంటుంది. కొంత వరకు తామర పురుగులు తట్టుకొని ఆకర్షణీయమైన ఎరువు రంగుతో ఘాటును కలిగి ఉంటుంది.



పంటల సాగులో సలహాల కోసం ఫార్మర్స్ కాల్ సెంటర్ 1800 425 0430 ను సంప్రదించండి.

# శనగకు ముందు కొత్తిమీర సాగుతో అధిక ఆదాయం

డా॥ పి. సుజాతమ్మ, ప్రధాన శాస్త్రవేత్త (సేద్య శాస్త్రం); కార్యక్రమ సమన్వయ కర్త,
కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసి, కర్నూలు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రబీ సీజనులో శనగ పంట ప్రతి సంవత్సరం 4.65 లక్షల హెక్టార్లలో సాగు చేయబడుతుంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలోనే ప్రతి సంవత్సరం రబీ సీజనులో శనగ పంట 1.7 లక్షల హెక్టార్లలో సాగు చేస్తున్నారు.

అయితే రైతులు సాధారణంగా ఖరీఫ్ సీజనులో పొలం ఖాళీగా ఉంచి రబీలో శనగ పంట సాగు చేస్తారు. ఇలా చేయడం వలన ఖరీఫ్‌లో పొలం ఖాళీగా ఉండటంతో పాటు పంట మార్పిడి జరగక పోవడంతో శనగ పంటలో వేరుకుళ్ళు తెగులు, మొదలు కుళ్ళు తెగులు మరియు ఎండు తెగులు ఉధృతి ప్రతి ఏటా పెరుగుతున్నాయి. దీని దృష్ట్యా ఏరువాక కేంద్రం వారు ఖరీఫ్‌లో శనగకు ముందు కొర్ర లేదా మినుము లేదా కొత్తిమీర సాగు చేసుకోమని సూచించడం జరిగింది. ఈ స్ఫూర్తితో హుస్సేనాపురం గ్రామం మరియు కాల్వ గ్రామం (ఓర్వకల్లు మండల) రైతులు శనగకు ముందు కొత్తిమేర సాగు చేయడానికి ఖరీఫ్ సీజను 2020 నుంచి ముందుకు వచ్చారు. ఈ సాగుకు 3-4 సార్లు కోతకు వచ్చే కొత్తిమీర రకాలైన ఇండామ్ మల్టీకట్, పిజారి మరియు సువాన్ వంటి వాటిని ఎంచుకోవటం జరిగినది. ఈ పంట జూన్ నెలలో విత్తితే ఆగష్టు మొదటి పక్షానికంతా అయిపోతుంది. శనగ పంటకు నేల తయారీకి తగినంత సమయం ఉండటంతో పాటు నేలలో శనగ పంటకు తగినంత తేమ కూడా సమకూరుతుంది. కాని శనగ ముందు కొర్ర సాగు చేయడంతో నేల తయారీలో ఉన్న ఇబ్బంది వల్ల రైతులు ముందుకు రావడం లేదు. అంతేగాక కొర్ర ధరలు కూడా రైతులు ఆశించినంతగా లేవు.

కొత్తిమీర ఎకరా సాగుకు రూ. 4,800/- కాగా, ఎకరా పంట రూ. 17,000/- నుండి 22,000/- వరకు అమ్ముతు న్నారు. అనగా రైతుకు కొత్తిమీర సాగు చేయడం వలన అదనంగా ఎకరానికి రూ. 12,200 నుండి రూ. 17,200/- వరకు ఆదాయం వస్తుంది. అంతేగాకుండా రైతులు వారి అనుభవంతో శనగకు ముందు కొత్తిమీర సాగు చేయడం వలన చీడపీడల ఉధృతి తగ్గినట్లు, దిగుబడి కూడా పెరిగినట్లు తెలియజేస్తున్నారు. ఈవిధంగా శనగకు ముందు కొత్తిమీర సాగు చేస్తూ హుస్సేనా పురం మరియు కాల్వ రైతులు మిగతా రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

### కొత్తి మీర సాగులో ఖర్చు వివరాలు (రూ. / ఎకరానికి) :

| | | |
|---|---|---|
| విత్తనం 10 కిలోలు / ఎకరానికి | : | రూ. 1,000/- |
| సేద్యం (గొర్రు + గుంటక) | : | రూ. 600/- |
| ట్రాక్టర్‌తో విత్తడానికి | : | రూ. 600/- |
| కూలీలు విత్తడానికి | : | రూ. 150/- |
| పై సాలు తోలడానికి | : | రూ. 500/- |
| కలుపు తీయడానికి (25-30 రోజులకు) | : | రూ. 1250/- |
| తెగులు మరియు పురుగు మందులకు | : | రూ. 550/- |
| ట్రాక్టర్‌తో పిచికారి | : | రూ. 150/- |
| మొత్తం సాగు ఖర్చు | | రూ. 4800/- |

మరింత సమాచారం కొరకు సంప్రదించాల్సిన
ఫోన్ నెం : 99488 13842

రైతులకు సమయోచిత సమాచార సేవకు వ్యవసాయ పంచాంగం 2023–2024 ధర రూ. **250/-** నగదు రూపంలో లేదా డి.డి. రూపంలో లేదా మని ఆర్డర్‌గా చెల్లించవచ్చు (పోస్టల్ చార్జీలు అదనం). మరింత సమాచారం కొరకు ప్రధాన వ్యవసాయ సమాచార అధికారి (సెల్ నెం. 91005 00223) వారిని సంప్రదించగలరు.



RNI NO : APTEL/2012/46939 **JUNE 2023** Postal Regd. No. GTR/82/2022-24
Date of Publication : 07-06-2023
Date of Posting 09-06-2023

## వ్యవసాయ కళాశాల, రాజమహేంద్రవరంలో నూతన భవనాల ప్రారంభోత్సవవ కార్యక్రమం




ANGRAU

# ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయము

**లాం, గుంటూరు - 522 034**

ముద్రణ & ప్రచురణ కర్త : ప్రధాన వ్యవసాయ సమాచార అధికారి, ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయము, గుంటూరు.
ముద్రణాలయం : ప్రజాశక్తి ప్రింటర్స్ & పబ్లిషర్స్ ప్రై.లి., కృష్ణనగర్, తాడేపల్లి, గుంటూరు జిల్లా.